ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 05, అక్టోబర్ 2023 16 పేజీలు



16వ పేజీలో...

## బాధ్యతలు స్వీకరించిన న్యాయమూర్తులు

# దయాగుణానికే.. దన్ను



## పాలేరుపై పట్టు బిగిస్తున్న బీఆర్ఎస్

### కారు పార్టీకి శ్రీరామరక్షగా కందాళ ఔదార్యం

### రాజకీయాలకు అతీతంగా ప్రతీ పల్లెకు సాయం

### కలిసి రానున్న కాంగ్రెస్ కుమ్ములాటలు

**పాలేరు** ఓటర్లు గత చరిత్రనే పునరావృతం చేయబోతున్నారా? సిట్టింగ్ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఔదార్యమే ఇప్పుడు బీఆర్ఎస్‌కు శ్రీరామరక్షగా నిలవబోతుందా? అంటే ఔననే సమాధానాలే వినిపిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా పాలేరు సీటు ప్రాముఖ్యతను సంతరించుకుంటున్న వేళ హేమాహేమీలు ఈ సీటు కోసం ఉబలాటపడుతున్నారు. అయితే స్థానిక శాసన సభ్యులుగా ఉన్న కందాళ ఉపేందర్‌రెడ్డి ఇవేమీ తనకు పట్టనట్లుగా కూల్‌గా ఉన్నారు. గడిచిన నాలుగున్నరేళ్లలో రాజకీయాలకు అతీతంగా ప్రతీ పల్లెలో తన ఔదార్యాన్ని చాటుకున్న కందాళ దయాగుణానికి ప్రజలు దన్నుగా నిలుస్తుండడం బీఆర్ఎస్‌కు కలిసొచ్చే అంశంగా మారింది. మరోవైపు పాలేరు టిక్కెట్ కోసం కాంగ్రెస్ నేతలు కయ్యాలకు కాలు దువ్వుతుండడం కూడా కందాళకు కలిసొచ్చే అంశంగా మారింది.

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త

2వ పేజీలో...



# ప్రభుత్వం ప్రకటించే పథకాలతో భూ ప్రకంపనలు సృష్టిస్తాం

- అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లులాంటివి
- పోడు వ్యవసాయదారులకు పట్టాలిచ్చాం
- ఈనెల 16న వరంగల్ సభలో ఎన్నికల మ్యానిపెస్టో
- వేపకుంట్ల, గణేశ్వరం సభల్లో మంత్రి పువ్వాడ



8వ పేజీలో...



# రాక్షస క్రీడ

రాజకీయం మాటున ఆడుతున్న రాక్షసక్రీడలో పేదోడు నలిగిపోతున్నాడు. ప్రభుత్వ పథకాలను గుండుగుత్తగా అమ్మేసుకుంటున్న నేతల అమానుషమైన తీరుతో పైసలు ఉంటేనే పథకాలు దరిజేరే పరిస్దితి వచ్చేసింది.ర్ట్రాస ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టామని చెప్పకుంటూ వస్తున్న దళిత,బిసిబంధు పథకాలు రాజకీయ దళారీలచేతుల్లో పడి అడ్డదారిలో పయనిస్తున్న దుస్దితి నెలకొంది.

ప్రభాతవార్త క్రైమ్ బ్యూరో/భద్రాద్రి కొత్తగూడెం

16 లో..

రాబంధుల్లా వాలిపోతున్నారు

బంధులపై వసూళ్ల దందా

దళిత, బలహీనవర్గాల రక్తం పీల్చేస్తున్నారు

నిన్నటిదాకా ప్రతిపక్షం వంతు

అధికారపార్టీలోనూ మొదలైన అవినీతితంతు

అంగట్లో సరుకుల్లా పథకాలే అమ్మేస్తున్నారు

పేదోళ్ళ నుండి లక్షల్లో గుంజే ప్రయత్నాలు


2వ పేజీలో...

## ఐక్య కార్యాచరణతోనే జర్నలిస్టుల

# ఇళ్ల స్థలాల సాధన

- -సిపిఎం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు
- -ప్రభుత్వం, కలెక్టర్ స్పందించకపోతే కలెక్టరేట్ ముట్టడి

ఖమ్మం, ప్రభాతవార్త

ఐక్య కార్యాచరణతో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు సాధించుకుందామని జర్నలిస్టు సంఘాలు, వివిధ రాజకీయ పక్షాల నేతలు, జర్నలిస్టులు పిలుపునిచ్చారు. ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో చిత్తశుద్ధి చూపాలని కోరారు. జర్నలిస్టుల కోసం

# దయాగుణానికే దన్ను

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎన్నికల ముహూర్తం ముంచుకొస్తున్న వేళ నేతలందరూ పల్లెబాట పట్టారు. టిక్కెట్ల కేటాయింపు మాటెలా ఉన్నా ఆశావహులందరూ నిత్యం ప్రజలతో మమేకమవుతున్నారు. మరికొందరు నేతలైతే వ్యక్తిగత సహాయాల పేరుమీద అప్పుడే పంపకాలు కూడా ప్రారంభించారు. అయితే పాలేరు నియోజకవర్గంలో మాత్రం ఇందుకు భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. సిట్టింగ్ శాసన సభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి గత ఐదేళ్లుగా ఇప్పుడు నాయకులు చేస్తున్న సహాయాలు చేస్తూనే వస్తున్నారు. రాజకీయాలు, ఎన్నికలను పక్కనబెట్టి నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టమొచ్చినా స్పందించిన కందాళకు ఇప్పుడు ఆ దయాగుణమే శ్రీరామరక్షగా మారింది. రాజకీయాల మాటెలా ఉన్నా ఆయన ద్వారా మేలు పొందిన కుటుంబాల సంఖ్య వేలల్లోనే ఉందంటే అతిశయోక్తి కాదు. ప్రధానంగా హైదరాబాద్ కేంద్రంగా ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారెందరికో అభయహస్తం అందించిన తీరు పాలేరు పల్లెల్లో ప్రతి నోటా వినిపిస్తూనే ఉంటుంది.

ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను నియోజకవర్గానికి తెస్తూనే మరో వైపు విద్యా, వైద్యం విషయంలో ఆయన వ్యక్తిగతంగా చేసిన సహాయాలు ఆయనకు ఇప్పుడు కొండంత అండగా మారాయి. ప్రస్తుతం నాయకులంతా పాలేరు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా కందాళ ఉపేందర్‌రెడ్డి మాత్రం కూల్‌గా ఉండడానికి కారణం గత ఐదేండ్లుగా పాలేరు ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకోవడమే వ్యక్తిగతంగా ప్రభుత్వ పరంగా తన వంతు సాయం చేయడానికి ఏ మాత్రం వెనక్కి తగ్గని కందాళ దయాగుణానికి ప్రస్తుతం ఆ లబ్ధి పొందిన వారు దన్నుగా నిలుస్తుండడంతో పాలేరులో తిరిగి గత ఫలితాలే పునరావృతం అవుతాయన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. మరో వైపు గతంలో కాంగ్రెస్ క్యాడర్ అధిక భాగం కందాళతో పాటు బీఆర్ఎస్‌లో చేరడం పాలేరులో ప్రస్తుతం కారు పార్టీ పటిష్టమైన పునాధులు వేసుకోవడంతో ఈ ఎన్నికల్లో కందాళను ఎదుర్కోవడం విపక్షాలకు కష్టతరంగా మారబోతోంది. అదలా ఉండగా కాంగ్రెస్ పార్టీలో నేతల నడుమ కయ్యాలు కూడా కందాళకు కలిసొచ్చే అంశాలుగా చెప్పవచ్చు. పాలేరు కేంద్రంగా తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాయల నాగేశ్వరరావులు ఎవరికి వారే సీటు తమదంటే తమదంటూ పోటాపోటీ కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో కాంగ్రెస్ క్యాడర్‌లో తీవ్ర అయోమయం నెలకొంది. ఈ ముగ్గురిలో ఎవరో ఒకరికి మాత్రమే అభ్యర్థిత్వం దక్కనుండగా మిగిలిన నేతలకు చెందిన వర్గీయులు సహకరించే పరిస్థితులు ఏ మాత్రం కనిపించడంలేదు. ఇవి చాలనట్లుగా వైఎస్ఆర్ సిపి అధ్యక్షరాలు కూడా పోటీ చేస్తారనే ప్రకటిస్తున్న నేపథ్యంతో అదే జరిగితే కాంగ్రెస్ ఓటింగ్ భారీగా చీలే అవకాశాలు లేకపోలేదు. దీంతో మొత్తంగా ఈ పరిణామాలన్నీ కారు పార్టీ అభ్యర్థి కందాళకు కలిసొచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

# ఐక్య కార్యాచరణతోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన

**(మొదటి పేజీ తరువాయి..)**

ఖమ్మంలో కేటాయించిన 23 ఎకరాల స్థలాన్ని అధిక ధర నిర్ణయిస్తూ జారీ చేసిన జివోను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. దీనికున్న అవరోధాలను జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కలెక్టర్ పిపి గౌతమ్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మంలోని సుందరయ్య భవనంలో బుధవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ పార్టీలు, జర్నలిస్టు సంఘాల నేతలు, జర్నలిస్టులు మాట్లాడారు. 20 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఖమ్మంలో జనవరిలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో ఏకైక హామీగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారన్నారు. ఆ మేరకు తొలుత ఐదు, ఆ తర్వాత 23 ఎకరాలకు పైగా కేటాయించినా పది నెలలు అవుతున్నా జర్నలిస్టులకు అందుబాటులోకి రాకపోవడాన్ని తప్పుబట్టారు. జర్నలిస్టులకు ఉచితంగా లేదంటే అతి స్వల్ప ధరకు స్థలాలు ఇవ్వాలని, లేనిపక్షంలో జర్నలిస్టు యూనియన్లు, రాజకీయ పక్షాలతో కలిసి సంఘటితంగా జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని నున్నా హెచ్చరించారు. జివో మార్చాలి, లేదంటే రిజిస్ట్రేషన్ వ్యాల్యూను బేస్ చేసుకొని కనీస ధరకు జర్నలిస్టులకు ప్లాట్లు ఇవ్వాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావిద్ పిలుపునిచ్చారు. కోట్ల విలువ కడితే అంత మొత్తాన్ని సామాన్య జర్నలిస్టులు ఎక్కడి నుంచి తెచ్చి చెల్లిస్తారని సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యాదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. జరననలిస్టుల కాలనీలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్న సిఎం కేసీఆర్ ఆ మాటే మరిచారని టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రామనారాయరణ అన్నారు. కనిశష్ట స్థానికక అధారంగా విశిష్ట అధికారాలతో కలెక్టర్ జర్నలిస్టు ఇళ్ల స్థలాలను కేటాయించే అవకాశం ఉందని కేసీఆర్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు వడ్డెల్లి విజయ్, సిపిఐ ఎంఎల్ ఎన్డీ నేతలు గిరి, వివిరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు దొబ్బల సౌజన్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్, యర్రా శ్రీకాంత్, కళ్యాణం వెంకటేశ్వర్లు, జర్నలిస్టు సంఘాల నేతలు పల్లా కొండల్‌రావు, వనం వెంకటేశ్వర్లు, కనకం సైదులు, ఆవుల శ్రీనివాస్, ఉషోదయం శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు వెంకట్రావు, మైస పాపారావు, గుద్దేటి రమేషన, సాగర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కనీ,వినీ ఎరుగని రీతిలో తూర్పులో సంక్షేమ మహాసభ

**మంత్రి కేటిఆర్‌కు ఘన స్వాగతానికి భారీ ఏర్పాట్లు**

**పాల్గొననున్న 60వేల మంది లబ్దిదారుల కుటుంబాలు**

**తూర్పు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే నన్నపునేని**

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 04, ప్రభాతవార్త*

తెలంగాణలోసంక్షేమ సభ అలాగే భారీ బహిరంగ సభ అనగానే గుర్తుకొచ్చేది వరంగల్ తూర్పు నియోజకవర్గం. స్థానిక ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పేరు ఒక్కటే అని నియోజకవర్గం అభివృద్ధి ఎంత గొప్పగా చేస్తున్నాడో అంతే గొప్పగా బిఆర్ఎస్ పార్టీ అందులో తన తల్లిదండ్రుల తర్వాత ఆరాధించే సిఎం కేసిఆర్ ఎలాగో అంతే గొప్పగా తన సోదరుడిలా అక్కున చేర్చుకునే మంత్రి కేటిఆర్ సభకు ఘన స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లును ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్వయంగా చూసుకుంటున్నారు. ఈనెల 6న వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జరగనున్న అభివృద్ధి, సంక్షేమ బహిరంగ సభకు ముఖ్య అతిధులుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటి.రామారావు రానున్నట్టు బుధవారం పత్రికా విలేకర్ల సమావేశంలో వరంగల్‌తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తెలిపారు. ఈ సభ జరగనున్న ఖిల్లావరంగల్ వాకింగ్ గ్రౌండ్‌లో బుధవారం ఎమ్మెల్యే నరేందర్ మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

ఇది పూర్తిగా ప్రభుత్వ పరమైనంటువంటి సంక్షేమ సమావేశం, రాష్ట్రంలో కనీ, వినీ ఎరుగని స్థాయిలో వివిధ ప్రభుత్వ పథకాల లబ్దదారుల కుటుంబాలు 15వేల మందితో పాటు వారి కుటుంబాలతో పాటు మిగతా ప్రజలు సుమారు 60వేల మందితో సమావేశం జరగనుంది. ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఎవరూ కని, విని ఎరుగని స్థాయిలో 2200 మందికి డబుల్ బెడ్ రూం ఇండ్లు, 1100 దళితబంధు, 4086 వికలాంగుల పెన్షన్లు, 3000 గృహలక్ష్మి, 786 మంది కల్యాణ లక్ష్మి, 60 షాది ముబారక్, 180 మందికి కుట్టు మిషన్లు పంపిణీ, 381 మంది రైతులకు పంట నష్ట పరిహారాలు, 18 మంది ప్రయివేటు సెక్టార్ ఆర్గనైజర్‌లో ఉన్న వారికి స్థల పంపిణీ చేయడం జరుగుతుంది. తెలంగాణ రాకముందు పరిస్థితులు, వచ్చాక ఈ ప్రాంతాన్ని ఎలా ముందకు తీసుకొచ్చామనే విషయాలను ప్రజల కళ్ల కట్టినట్టు వివరించబోతున్నాం. తెలంగాణ ప్రగతి గురించి సవివరంగా చెప్పడమే ప్రధాన అంశంగా ఈ సమావేశం ఉంటుందన్నారు. సభ కోసం జిల్లా మంత్రి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర చైర్మన్లు, కార్పొరేటర్లు అందరం సంయుక్తంగా సభను విజయవంతం చేద్దామన్నారు. తెలంగాణలో ఎన్నికల శంఖారావం వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచే జరగనుందని కార్యకర్తలు కూడా ఉత్సాహంగా ఉన్నారన్నారు. అందరిని సంప్రదించి, నిరుపేదలు ఎవరో గుర్తించి సంక్షేమ పథకాలను అందజేశామన్నారు. అన్ని వర్గాల ప్రజలు, అలాగే జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుం దన్నారు. ప్రతి ఒక్క వర్గాన్ని కేసిఆర్ తమ సంక్షేమ పథకాలతో అక్కున చేర్చుకున్నా రన్నారు. నిరుపేదల కుటుంబాల్లో వెలుగులు నింపే విధంగా వారి కుటుంబాలల్లో మంచి భవిష్యత్ ను కనపడేలా ఆ సంక్షేమ సమావేశం జరుగు తుందన్నారు. ఈ సమావేశానికి వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రతి ఆడబిడ్డలు, ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. శాసన సభ్యునిగా రెండోసారి మీ ముందుకు వస్తున్నానని, ఆ రోజు ఒక నివేదికను తాను చేసిన దానిపై వినిపిస్తానన్నారు. మంత్రి కేటిఆర్‌కు రాష్ట్రంలో ఎక్కడా జరగని ఘనస్వాగతం వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి పలుకుదామన్నారు.

# బతుకమ్మ చీరెల పంపిణి

*మహబూబాబాద్, అక్టోబర్04, ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లాలో బుధవారం ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ బుధవారం బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. సిఎం కేసీఆర్ పాలనలో మహిళలు అభివృద్ధి చెందార న్నారు. మహిళల సంక్షేమమే ద్యేయంగా సిఎం పనిచేస్తున్నారన్నారు. గత పాలకులు మహిళలకు ఏ ఒక్క సంక్షేమపథకాన్ని ప్రవేశపెట్టిన దాఖలాలు లేవన్నారు. రాబోయే ఎన్నికల్లో మహిళలందరు బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండి ముచ్చటగా మూడవసారి సిఎం కేసీఆర్‌ను సిఎం చేయాలన్నారు. అనంతరం యువకులకు స్పోర్ట్స్ కిట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎం.డి ఫరీద్, కౌన్సిలర్లు, అధికారులు, బారాస నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# తిమ్మరాయినిపహాడ్‌లో బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

*చెన్నారావుపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త*



మండలంలోని తిమ్మరాయిడిపహాడ్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు.ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ కార్యకర్తలను ఏకం చేయాలని లక్ష్యంతో గ్రామ సర్పంచ్ కొండవీటి ప్రదీప్ కుమార్‌లు ఏర్పాటు చేసిన కార్యాలయానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ప్రారంభించి వాటిని ఉద్దేశించి మాట్లాడారు.గ్రామంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు కావడం ఎంతో సంతోషమన్నారు.ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తున్న పార్టీ గెలుపుకు కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కంద కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు బాల వెంకన్న, జెడ్పి కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, గ్రామ రైతు కన్వీనర్ కొండవీటి ప్రదీప్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రెడ్డి మాస్ కుమార్, ఉపసర్పంచ్ పూదట శౌరి రాజు, పుట్టి భాస్కర్, నరిశెట్టి రాజు, గోపయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన

*ఖానాపురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త*



మండలం లోని రంగాపురం గ్రామంలో మున్నేరు వాగుపై 7 కోట్లతో బ్రిడ్జిల్లా నిర్మాణా నికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ మున్నేరుపై మూడు వారదులును నిర్మిస్తున్నట్లు తెలిపారు.చెన్నారావుపేట, ఖానాపురం మండలాల రైతుల ప్రజల దశాబ్ధాల కలను నెరవేర్చడానికి నిర్మాణాలు చేస్తున్నట్లు తెలిపారు.రెండు మండలాల కలయికతో ప్రజల రావాణా సులభతరం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, జెడ్పిటిసి బత్తిని స్వప్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ కన్వీనర్ వెంకట్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట నరసయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతాప్‌ను ఆదర్శంగా తీసుకోవాలి...



కారేపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త : సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మనం చేసే మంచి పనులు భావితరాలకు దిక్సూచిగా నిలుస్తాయని కారేపల్లి ఎస్సై పి రామారావు అన్నారు. కారేపల్లిలో గల సంత దేవాలయం ప్రాంగణంలో బుధవారం సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య అధ్యక్షతన ఆలయ అభివృద్ధి విషయమై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. దేవాలయ అభివృద్ధి కోసం కారేపల్లి గ్రామానికి చెందిన మేదర వీర ప్రతాప్ టోనీ తన తండ్రి మేదర వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం రూ. 1,50,000లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కారేపల్లి ఎస్సై పి రామారావు మాట్లాడుతూ.... ఎంతో సంపద ఉండి డబ్బులు మూలుగుతూ ఉండి, పిల్లికి కూడా బిచ్చం పెట్టకుండా దానదర్మాలు చేయకుండా ఉన్నవారు ఎవరైనా ఉంటే వారందరూ మేదరి వీర ప్రతాప్ (టోనీ)ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తాను సామాన్య మానవుడైనా, తనకు అంతగా డబ్బు లేకపోయినా, తండ్రి జ్ఞాపకార్థం విరాళం అందజేసిన మేదరి వీర ప్రతాప్‌ను అభినందించారు. డబ్బులు మూలుగుతున్న వారు తోటి మనిషికి సహాయం చేయకపోయినా కనీస దేవాలయాలకు సహాయం చేసినా వారికి పుణ్యం, పురుషార్థం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంత చైర్మన్ మట్లాడుతూ... సంతను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలన్న రూ. 50లక్షలకు పైగా నిధులు అవసరమవుతాయన్నారు. ప్రధానంగా కాంపౌండ్ వాల్ నిర్మాణంతో పాటు సంత ఆదాయాన్ని పెంచే క్రమంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. దాతలు తమ వంతుగా విరాళాలను అందజేస్తే ప్రభుత్వం ద్వారా మరిన్ని నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం అందరూ కలిసి మేదరి వీర ప్రతాప్ (టోనీ)కి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఎస్సై రామారావును, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, తలారి చంద్రప్రకాష్, నేదునూరి నరేష్‌లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెదునూరి నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, యర్రా చక్రపాణి, సురేందర్, మనియార్, ఆలయ పూజారి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ గణితి నారాయణ, ఆదెర్ల రామారావు, తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### పేకాట స్థావరంపై పోలీస్ దాడులు

దమ్మపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త: గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న స్థావరంపై బుధవారం పోలీసులు దాడి చేశారు. మండల పరిధిలోని మొద్దులగూడెం ప్రాంతంలో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ ప్రవీణ్ తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో రూ.60వేల నగదు స్వాధీనం చేసుకొని జూదర్లను అదుపులోకి తీసుకున్నారు.

## నిరుపేదలకు నిత్యావసరాలుఅందజేత



కారేపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త : సింగరేణి మండలంలోని పలు నిరుపేద కుటుంబాలకు బోడేపూడి ట్రస్టు ద్వారా సోమవారం పలు కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు. నేషనల్ హ్యూమాన్ రైట్స్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ షరీఫ్ పాషా ఆధ్వర్యంలో బుధవారం కారేపల్లి మండలంలో బోడేపూడి ట్రస్ట్ వ్యవస్థాపకులు బోడేపూడి రాజా పర్యటించారు. ముందుగా తులస్యతండాలో అనారోగ్యంతో మందానికే పరిమితమైన గుగులోత్ బుజ్జి, అనంతరం భీమలపాడు గ్యాస్ పేలుడు ఘటనలో ఒక కాలు కోల్పోయిన విలేఖరి ఆంగోత్ కుమార్, అదే విదంగా కారేపల్లి చాకలి బజార్లో ఒంటరి వృద్దురాలు దాసరి పుల్లమ్మ, గౌడ్ బజార్లో బోధకాలతో బాధపడుతున్న కేశగాని కోటయ్య, అంబేద్కర్ కాలనీలో కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న గజ్జెల అచ్చమ్మలను పరామర్శించి ఆయా కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద కారేపల్లి యువకులకు క్రికెట్ కిట్‌ని అందజేశారు. ఈ సందర్భంగా బోడెపూడి రాజా మాట్లాడుతూ... ఏలాంటి రాజకీయ ప్రస్తావన లేకుండా ముందుక వచ్చి వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నానని, సేవే లక్ష్యం, ప్రేమ్ మార్గంగా తన ప్రయాణం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు జూపెల్లి కృష్ణ, పెరుమల్లి యూత్ నాయకులు జంగిలి వీరనాగులు, బాదావత్ అనిల్, మండల పాత్రికేయులు రాయల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల మానవహారం

కారేపల్లి,అక్టోబర్ 4, ప్రభాతవార్త : తమ సమస్యల పరిష్కారం కోసం 11రోజులుగా ఆశాలు, వారం రోజులుగా మధ్యాహ్నం భోజన కార్మికులు సమ్మె చేస్తున్నారు. ఈ రోజు సమ్మె శిభిరం నుండి ప్రదర్శనగా 2రంగాల కార్మికులు బస్టాండ్ సెంటర్ వరకు నినాదాలు చేస్తూ వచ్చి మానవహారం నిర్వహించారు. జరిగిన సబకు ఆశా వర్కర్ యూనియన్ మండల అధ్యక్షురాలు వాంకుడోత్ కమల అధ్యక్షత వహించగా సీఐటీయు మండల కన్వీనర్ కె నరేంద్ర మాట్లాడు తూ. గత కొంత కాలంగా ఆశా వర్కర్లు మధ్యాహ్నం భోజన కార్మికులు సమ్మె చేస్తున్న గ్రామాలలో వైద్యం, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం ప్రజల కోసం ఆది చేశాం... ఇది చేశామని చెప్పుకునే కేసీఆర్ ప్రభుత్వం అతి తక్కువ వేతనంతో జీవిస్తున్న కార్మికులకు వారు అడిగిన న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించడం లేదని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జీవో నెంబర్ 8ప్రకారం వేతనాలు ఇవ్వాలని, ఆశాలకు 18వేతనం చెల్లించాలని పీఆర్సీ అమలు చేయాలని 32రకాల ఫైళ్ళను ప్రభుత్వం ప్రింట్ చేసి ఇవ్వాలని ప్రమాద భీమా ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌కి నిర్ణయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడీ లాగా ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి కూడా వెనకాడమని ప్రభుత్వం ఈ సమ్మెకు దించాలని బాధ్యత వహించాలని, వచ్చే ఎన్నికల్లో ఈ సమ్మెల ప్రభావం పడుతుందని కే నరేంద్ర హెచ్చరించారు.

## సిపిఎం సానుభూతిపరుడు సంగయ్య మృతి

తల్లాడ, అక్టోబర్ 04, ప్రభాతవార్త



మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతిపరుడు అద్దంకి సంగయ్య మృతిచెందారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు తాతా భాస్కరరావు సంగయ్య పార్థీవదేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, సిపిఐ (ఎంఎల్) నాయకులు డి. శ్రీనివాసరావు, షేక్ లాల్‌మియా, మేడి వెంకయ్య, అద్దంకి సురేష్, అద్దంకి అర్జునరావు, మల్లారం మాజీ సర్పంచ్, మేడి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల భిక్షాటన



తల్లాడ, అక్టోబర్ 04, ప్రభాతవార్త

గత పది రోజుల నుంచి తమ వేతనాలు పెంచాలని ఆశ వర్కర్లు చేస్తున్న మండల కేంద్రమైన తల్లాడలో చేస్తున్న దీక్షలో భాగంగా బుధవారం తల్లాడ సెంటర్లో చిరు వ్యాపారుల వద్ద నుండి భిక్షాటన చేసి నిరసన తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, పరిష్కరించేంత వరకు సిఐటియు ఆధ్వర్యంలో పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా నాగేశ్వరరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ కాజామియా, ఆశా వర్కర్లు తాళ్ళ రాణి, జ్యోతి, నాగలక్ష్మి, నాగేంద్ర కుమారి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గండ్ర చిత్రపటానికి పాలాభిషేకం

చిట్యాల, అక్టోబర్ 4, ప్రభాతవార్త

చిట్యాల మండలకేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి చిత్రపటానికి చిట్యాల ముదిరాజ్ నాయకులు పాలాభిషేకం చేశారు. ముదిరాజ్ కులస్థులను గుర్తించి జిల్లా కేంద్రంలో 30గుంటల భూమిని, రూ.10లక్షలను కమ్యూనిటీ హాల్ కోసం కేటాయించినందుకు హర్షిస్తూ క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డికి అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు సాద మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రాజమొగిలి, చిట్యాల మండల అధ్యక్షుడు పుట్ట మొగిలి, వివిధ గ్రామాల మచ్చ పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు రమేష్, రఘు, స్వామి, చంద్రయ్య, రాజు, రాయమల్లు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లులను తనిఖీ చేసిన జేసి



కల్లూరు, అక్టోబర్ 04, ప్రభాతవార్త

కల్లూరులోని రైస్ మిల్లులను జాయింట్ కలెక్టర్ మధుసూధన్ నాయక్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహణ రికార్డుల,ు ప్రభుత్వానికి పంపించాల్సిన బియ్యం పంపించనందున తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కల్లూరు మండలంలోని రైస్ మిల్లులు సకాలంలో లక్ష్యాన్ని పూర్తి చేయనందున ఎఫ్‌సిఐ సివిల్ సప్లైకు బియ్యం సరఫరాలో లక్ష్యంలో నిర్లక్ష్యం వహించినందున తనిఖీలు నిర్వహించి ఈ నెల చివరికెల్లా లక్ష్యాన్ని పూర్తి చేయనిచో చర్యలు తీసుకుంటామని మిల్లు యజమానులకు హెచ్చరికలు జారీచేశారు. రైస్ మిల్లుల ఆవరణలలో ధాన్యం నిల్వలు, బియ్యం నిల్వలు, ఏ, బి రికార్డులను పూర్తి స్థాయిలో పరిశీలించారు. లక్ష్యాన్ని పూర్తి చేయటంలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిటి సత్యనారాయణ, మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు, క్రీడా సామాగ్రి పంపిణీ



ముదిగొండ,అక్టోబర్ 3, ప్రభాతవార్త : ప్రతి గ్రామ పంచాయితీ పరిధిలో క్రీడా ప్రాంగణం పూర్తి చేసినటువంటి ప్రతి గ్రామ పంచాయితీలకు బుధవారం రైతు వేదికలో క్రీడా సామాగ్రి క్రికెట్, వాలీబాల్, డంబెల్స్, టీషర్ట్స్ వీటితో పాటుగా ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ నిర్వహించారు. రాష్ట్ర వితనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజులు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండలం ప్రజా పరిషత్ అధ్యక్షులు సామినేని హరిప్రసాద్, జడ్పీటీసీ పసుపులేటి దుర్గ, ముదిగొండ గ్రామ పంచాయితీ సర్పంచ్ మందారపు లక్ష్మీ, వెంకన్న, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పోట్ల ప్రసాద్, ఎంపీడీవో అశోక్, తహశీల్దార్ వై రామారావు, ఎంపీవో పి సూర్యనారాయణ, ముదిగొండ మండల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## పల్లెలో వైద్య శిబిరాలు నిర్వహించాలి

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండలంలో మారుమూల గ్రామాల్లో ప్రజల విష జ్వరాలతో అల్లాడుతున్నారని, ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంపులు నిర్వహించి, విష జ్వరాలను అదుపు చేయాలని సిపిఎం పార్టీ నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలంలో ములకపాడు గ్రామంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చ వెంకటేశ్వర్లు, కారం పుల్లయ్య పాల్గొని, మాట్లాడారు. దుమ్ముగూడెం మండలంలో ప్రతి గ్రామంలో ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నారని వారు అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గాలమాంచి వంశీ కృష్ణ, మార్కం చంద్రయ్య, కొండపల్లి శ్రీధర్, బి.రమేష్, సత్యనారాయణ, వీరరాజు, వీరభద్రం, కొమరం చంటి తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద కమలాపురంలో వైద్య శిబిరం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద కమలాపురం గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 89 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా చూడలని, ప్రతి ఒక్కరూ దోమ తెరలను వినియోగించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మొబైల్ డాక్టర్ నాగరాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ హన్మంతు, హెల్త్ అసిస్టెంట్లు ధర్మయ్య, గంగధర్, నర్సింహా రావు, చలపతి, ఏఎన్ఎం గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐలలో మిగిలిన సీట్లకు వాక్ ఇన్ అడ్మిషన్స్ భర్తీ

భద్రాచలం ప్రభాతవార్త:

ఎంప్లాయిమెంట్ అండ్ ట్రెనింగ్ హైదరాబాద్ ప్రభుత్వ ఐటిఐలలో మిగిలిన సీట్లకు వాక్ ఇన్ అడ్మిషన్స్ ద్వారా కౌన్సిలింగ్ చేపట్టి మెరిట్ ప్రకారం సీట్లు భర్తీ చేయడం జరుగుతుందని ప్రభుత్వ ఆర్ఐటిఐ కృష్ణ సాగర్ ప్రిన్సిపాల్ చంద్రమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రీషియన్-4, ఇన్స్ట్రుమెంట్ మెకానిక్-18, ఫిట్టర్-9, మోకానిక్ మోటార్ వెహికల్-17, ఎలక్ట్రానిక్ మెకానిక్-19, కోప-47, ట్రేడ్‌లలో ప్రవేశం ఉటుందని ఆయన అన్నారు. ఖాళీ సీట్లకు ఆసక్తి ఉన్న తాజా అభ్యర్థిలు వెబ్సైట్లో నమోదు చేసుకోవాలని, అయితే ఇప్పటికే నమోదు చేసుకున్న అభర్థులు మళ్లీ నమోదు చేసుకోవడం అవసరం లేదని, వారు కన్వీనర్ కోటా కింద వాక్ ఇన్ అడ్మిషన్స్ కైన్సిలింగ్‌కు హాజరుకావాలని ఆయన తెలుపుతూ, ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు అక్టోబర్ 1నుండి 8 అక్టోబర్ వరకు దరఖాస్తు చేసుకోవాలని, అలాగే వెబ్సైట్లో నమోదు చెసుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ సెట్, ఆన్లైన్ దరఖాస్తు ప్రింట్ కాపీలతో ప్రభుత్వ ఆర్ ఐ టి ఐ కృష్ణసాగర్‌లో 9 అక్టోబర్ 2023 మరియు 10 అక్టోబర్ 2023న ఉదయం 11 గంటల నుండి వాక్ ఇన్ అడ్మిషన్స్ కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని, అభ్యర్థులు పదవ తరగతి పాస్ అయి 1-9-2023 నాటికి 14 సంవత్సరాలు నిండి ఉండాలని ఆయన అన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

### -సత్ప్రవర్తనతో కలిగి ఉండాలని

### -ఎస్సై రాజ్ కుమార్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండల వ్యాప్తంగా ఉన్న రౌడీ షీటర్లకు ఎస్ఐ రాజ్ కుమార్ మంగళవారం రాత్రి బూర్గంపహాడ్ పోలీస్‌కి పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. సత్ప్రవర్తనతో కలిగి ఉండాలని ఎటువంటి క్రైములకు పాల్పడరాదని సూచించారు.

## ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లకు అక్టోబర్ 15వరకు గడువు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లకు అపరాధ రుసుముతో ఈనెల 15వ తేదీ వరకు ఉటుందని స్థానిక జూనియర్ కళాశాల సార్వత్రిక విద్యాపీఠం ఇంచార్జ్ నాగేశ్వరావు బుధవారం ఓ ప్రకటనలు తెలిపారు. చదువు మధ్యలో మానివేసిన వారికి చదువు కోవాలని కోరిక చదువు కోవాలని కోరిక ఉన్నావారికి మంచి అవకాశం అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆయన పేర్కొన్నారు. పూర్తి వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9701916240.

## సత్ప్రవర్తనతో మెలగండి లేకుంటే కఠిన చర్యలు తప్పవు

### -భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్

చర్ల ప్రభాతవార్త:

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని, ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని నేరాలకు పాల్పడితే జైలు జీవితం తప్పదని భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్ హెచ్చరించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలంలోని రౌడీషీటర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో గౌరవప్రదంగా మెలగాలని తద్వారా మంచి వారిగా ముందకు సాగాలని ఆయన సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే తీవ్రమైన చర్యలు అనుభవించాల్సి ఉంటుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇక నుండి ఇటువంటి నేరాలకు పాల్పడకుండా ఉండి సమాజంలో సముచిత స్థానంలో నిలిచేలా గౌరవప్రదం మెలగాలని ఆయన హితవు పలికారు. ఎటువంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరంగా జైలు జీవితం తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐ బి సి రాజగోపాల్ ఎస్సైలు నర్సిరెడ్డి, పివిఆర్ సూరి వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం టూ భీమవరం నూతన బస్సు సర్వీస్

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త:



భద్రాచలం డిపో నుండి భీమవరం వరకు నూతన బస్సు సర్వీస్‌ను డిపో మేనేజర్ రామారావు ప్రారంభించినారు. ఇట్టి బస్సు భద్రాచలంలో మధ్యాహ్నం 14.00 గంటలకు బయలుదేరి కొత్తగూడెం, సత్తుపల్లి, చింతలపూడి, ఏలూరు మీదుగా భీమవరం రాత్రి 20.30గంటలకు ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌గా వెళ్లును. తిరిగి ఉదయం 06.15 గంటలకు భీమవరంలో బయలుదేరి మధ్యాహ్నం 12.45 గంటలకు భద్రాచలం చేరును. కావున ప్రయాణీకులు ఈ యొక్క సర్వీస్‌ను వినియోగించుకువాలని డిపో మేనేజర్ రామారావు కోరారు. కార్యక్రమంలో సిఐ వి గౌతమీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపాధ్యాయునికి ఉస్మానీయా యూనివర్సిటీ డాక్టరేట్

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:

ఉస్మానియా యూనివర్సిటీ నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టర్ భద్రాచలం ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ధర్మసోతు వీరన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారని కళాశాల ప్రధానాచార్యులు డి.భద్రయ్య తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి రసాయన శాస్త్ర విభాగంలో నోవెల్ సబ్ స్టిట్యూటెడ్ ట్రైయోజోల్ హెటెరోసూక్లిక్ సమ్మేళనాల యొక్క సింథసిస్, క్యారెక్టరైజేషన్ మరియు యాంటీ-కాన్సర్, యాంటీ-మైక్రోబయోయల్ యాక్టివిటీస్ మరియు మాలిక్యూలర్ డాకింగ్ స్టడీస్ యొక్క పరిశోధన అనే అంశంపై ప్రొఫెసర్ జే. రాంచందర్ పర్యవేక్షణలో సిద్ధాంత గ్రంథానికి గాను డి. వీరన్న డాక్టరేట్ పొందారు. అంతర్జాతీయ జర్నల్‌లో తన రెండు పరిశోధన వ్యాసాలు ప్రచురించటం జరిగినది. తన విద్యాభ్యాసమును గ్రామీణ ప్రాంతమైన గాజుల గట్టు గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు ఏడవ తరగతి వరకు పూర్తిచేసి అనంతరం మండల కేంద్రమైన గూడూరు నందు పదవ తరగతి వరకు చదవినారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో తన యొక్క పోస్ట్ గ్రాడ్యుయేషన్ 2009వ సంవత్సరంలో పూర్తి చేసినారు. 2011లో ఏపీపీఎస్సీ నిర్వహించిన డిగ్రీ లెక్చరర్ ఉద్యోగంలో రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించి ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్, ఖమ్మం ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో తొలిత చేరారు. అనంతరం విధి నిర్వహణలో భాగంగా జరిగిన బదిలీలలో 2018 సంవత్సరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం వచ్చారు. డాక్టరేట్ పొందిన సందర్భంగా కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల సి.పి.డి.సి మెంబర్స్ మరియు విద్యార్థులు వీరన్నను అభినందించి సన్మానించడం జరిగింది.

## చిన్న మిడిసిలేరులో ఎమ్మెల్యే పొదెం

చర్ల ప్రభాతవార్త:



బుధవారం భద్రాచలం నియోజకవర్గం చర్ల మండలం పర్యటన లో భాగంగా చిన్న మిడిసిలేరు గ్రామంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్యఅతిథిగా భద్రాచలం శాసన సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు ఎఐసిసి సభ్యులు పొదెం వీర్రయ్య హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులందరూ శాసనసభ్యులకు సాగర్ స్వాగతం పలుకుతూ వందలాదిమంది కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ముందుగా కాంగ్రెస్ పార్టీ పతాక ఆవిష్కరణ చేసి కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మెలను శాసనసభ్యులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఆ కార్యక్రమంలో ఎల్ఎం కోఆర్డినేటర్, టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మురళితో పాటుగా చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జట్టిటిసి, ఎంపిటీసీలు, సర్పంచ్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నియామకపు పరీక్షలు శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం ప్రభాతవార్త:

ఇండియన్ బ్యాంక్ ప్రో బెషనరీ ఆఫీసర్లు మరియు గుమస్తాలు నియామకపు పరీక్షలు శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు అవసరమయ్యే శిక్షణను తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ హైదరాబాదు వారిచే 60రోజులు ఉచితంగా ఇచ్చుటకు పిఈటిసి హైదరాబాదులో ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ఎస్టీ, ఎస్టీ, బీసీ, అభ్యర్థులు డిగ్రీ ఆధారంగా ఎస్టి 75, ఎస్సీ 15, బీసీ 10, మంది చొప్పున మొత్తం 100మంది అభ్యర్థుల డిగ్రీ ఆధారంగా ఈనెల 16నుండి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ పొందగలరు అభ్యర్థులు ఆన్లైన్ వెబ్సైట్లో ఈనెల 10వ తేదీ లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు. దరఖాస్తు చేసుకొనె తెలంగాణ అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం 3.0 లక్షలు దాటకూడదని, మరిన్ని వివరాలకు 04027540104 ఫోన్ నెంబర్‌కు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల లోపు అన్ని పని దినాలలో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రజా సమస్యలు తెలుసుకోవటం కోసమే పాదయాత్ర

### - సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్

*తల్లాడ, అక్టోబర్ 04, ప్రభాతవార్త*

సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రజా సమస్యలు తెలుసుకోవటం కోసమే పాదయాత్ర చేపట్టినట్లు సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ వెల్లడించారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గురువారం పినపాక నుండి ప్రారంభమయ్యే యాత్ర సత్తుపల్లిలోని గంగారం వరకు పది రోజుల పాటు పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని



వెల్లడించారు. పాదయాత్రలో భాగంగా ఆ రోడ్డు ప్రక్కనే ఉండి గ్రామాలకు వెళ్ళి సమస్యలను తెలుసుకుని ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ఈ యాత్ర దోహదపడుతుందని తెలిపారు. ఇటీవల ఏఐసిసి ఆరు పథకాలను మేనిఫెస్టోలో చేర్చటంతో మంచి స్పందన వస్తుందని, ఈ పాదయాత్రలో వాటిని ప్రజలకు వివరించడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, బానోతు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలను సందర్శించిన కమీషనర్

*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 04, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయం, శ్రీ భ్రమరాంబ సమేతశ్రీ మల్లిఖార్జున స్వామి వారి దేవాలయాలను బుధవారం రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమీషనర్ రామకృష్ణారావు సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకుఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి పట్టు వస్త్రాలతో పాటుఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయాలలోని సమస్యలపై చర్చించి, పరిష్కారం కోసం పలు సూచనలు చేశారు. ఈయన వెంట ఖమ్మం జిల్లా సహాయక కమీషనర్ సులోచన, కొత్తగూడెం డివిజినల్ ఇన్స్పెక్టర్ భేల్ సింగ్, ఖమ్మం డివిజన్ ఇన్స్పెక్టర్ సమంత, భద్రాచలం డివిజన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు,



ఆలయ మేనేజర్ పివి రమణ, బాలాజీ ఆలయ మాజీ చైర్మన్ వనమా గాంధీ, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# దళిత బంధుతో దళితుల జీవితాల్లో వెలుగులు

### మున్సిపల్ చైర్మన్ మహేష్

*సత్తుపల్లి, అక్టోబర్ 04,*

దళితులు సమాజంలో అభివృద్ధికి ఆమెడు దూరంలో ఉంటున్నారని, వారి జీవితాలలో వెలుగులు నింపడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు ప్రవేశ పెట్టారని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్, వెంగళరావు నగర్ , ప్రాంతాలలో ఆయా కౌన్సిలర్లు కంటె లక్ష్మీ, ఆప్పారావుల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చిత్ర పటాలకు దళితులు బుధవారం పాలాభిషేకం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దళిత బంధు పథకం ద్వారా సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు ఐటి మంత్రి కేటీఆర్ , రాజ్యసభ సభ్యులు బండి పార్థ సారథి రెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలకు గాంధీనగర్, వెంగళరావు నగర్ , జవహర్‌నగర్ కాలనీలకు చెందిన దళితులు కృతజ్ఞతలు తెలిపారు. సత్తుపల్లి సభలో మంత్రి కేటీఆర్ ప్రకటించిన గంట వ్యవధిలోనే నియోజకవర్గంలోని దళితులందరికి దళిత బంధు అమలు జారీ పట్ల నియోజకవర్గ దళితుల తరుపున చైర్మన్ మహేష్ కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఈ ఫధకం రూ. 10 లను దళితులు దళితులు ఆర్ధికంగా స ద్వినియోగం చేసుకొని భవిష్యత్‌లో అభివృద్ధి చెందాలని మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు రఘు, అద్దంకి అనీల్, నాగుల మీర, బీఆర్ఎస్ పట్టణ అద్యక్షులు ఎస్‌కె. రఫి, మేకల నర్సింహారావు, నడ్డి ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ చట్టాల అమలు కోసం ఉద్యమ కార్యాచరణ

*గూడూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త*

ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ చట్టాలను, జిఓలను పకడ్బంధీగా అమలు చేసేందుకు తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ చేపట్టబోతున్నామని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఈసం సుధాకర్, పడిగె నాగేశ్వర్‌రావులు అన్నారు. ఈమేరకు గూడూరులో బుధవారం నిర్వహించిన తుడుందెబ్బ సమావేశంలో వారు మాట్లాడారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యూలు ఏజెన్సీ ప్రాంతాల్లో జిఓనం. 3తో పాటు 29 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన జిఓలన్నింటినీ చట్టాలుగా చేసి వాటిని 9వ షెడ్యూలులో చేర్చి రక్షణ కల్పించాలని డిమాండ్ చేసారు. ఈమేరకు జిల్లాలోని అన్ని ఆదివాసీగూడాలలో ఈనెల 7 నుండి చైతన్య యాత్రలు నిర్వహించి ఆదివాసీల సమస్యలపై ఉద ్యమానికి ఆదివాసీ యువతను, మహిళలను, నిరుద్యోగులను, ఉద్యోగులను సిద్ధం చేస్తామన్నారు. ఈ యాత్రలు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నిర్వహిస్తామన్నారు. ఆదివాసీల అస్తిత్వం, సాంస్కృతిక పోరాటాలకు ఆదివాసీ బిడ్డలు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ జిల్లా, మండల అధ్యక్షులు బొలి ్ల సారయ్య, లింగాల కిరణ్‌కుమార్‌లతో పాటు ఈసం మల్లిఖార్జున్, తాటి సునిల్, కొట్టెం వజ్జయ ్య, కత్తుల నాగేష్, శ్రీను, సారయ్య, సురేష్, నగేష్‌లు పాల్గొన్నారు.

తుడుందెబ్బ అధ్యక్షుడికి సన్మానం....

తుడుందెబ్బ గూడూరు మండలశాఖ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన లింగాల కిరణ్‌కుమార్‌కు ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలోఅభినందనలు తెలుపుతూ శాలువాతో సన్మానించి మెమెంటో అందజేసారు. ఈమేరకు బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కొరకు సంఘటిత పోరాటాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం వెంకన్న, ఆర్ పాపయ్య, వెంకన్న, సునిల్, రజిత పాల్గొన్నారు.

# వెనుకబడి ఉన్న విద్యార్థులపై దృష్టి సారించాలి

*గూడూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త*

తరగతి గదుల్లో వెనకబడి ఉన్న విద్యార్థులను గురి ్తంచి వారి విద్యా ప్రగతి పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. గూడూరులోని ప్రాథమిక పాఠశాలను బుద వారం ఆయన సందర్శించారు. పాఠశాలకు చెందిన వివిధ రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు. తొలి మెట్టు కార్యక్రమ ప్రణాళికతో విద్యాబోధన చేయ డం ద్వారా విద్యార్థులు పాఠ్యాంశాలను సులువుగా అర్థం చేసుకుంటారన్నారు. ప్రతిరోజు పీరియడ్ ప్లాన్స్‌కు అనుగుణంగా విద్యాబోధనతో పాటు వర్క్‌బుక్ చేయించాలన్నారు. వారంలో ఐదు రోజుల విద్యాబోధన తర్వాత ఆరవ రోజు మూల్యాంకనం తప్పనిసరిగా నిర్వహించాల న్నారు. ఎస్ఇఎస్ పరీక్షలు కూడా ఎప్పటికప్పుడు నిర్వహించి మార్కులను రికార్డు చేయాలని సూచించారు. మన ఊరు-మన బడి కార్యక్రమం కింద పాఠశాలలో చేపట్టిన పనులను పూర్తయేలా చూసుకోవాలన్నారు. ఎఎంఓ సందర్శన సమయంలో హెచ్ఎం రాముడు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, జయశ్రీ, యశోద, షైనాబీ, కొండమ్మలు అందుబాటులో ఉన్నారు.





## వైద్య శిబిరం ఏర్పాటు



*ఎర్రుపాలెం, అక్టోబర్ 4, ప్రభాతవార్త :*

బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య పరిదిలోని బంజర గ్రామపంచాయితీ వద్ద వైద్యులు డా॥ పుష్పలత ఆధ్వర్యంలో వైద్య శిబిరం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా జ్వరం, జలుబు, దగ్గు, షుగర్, బీపీ వంటి వ్యాధులతో బాధపడుతున్న 83 మందిని పరిక్షించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యులు పుష్పలత మాట్లాడుతూ.... వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాలు, పాత టైర్లు, వాడి పారవేసిన కొబ్బరిబొండాలు లేకుండా చూసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాణావత్ రంగా, హెచ్ఈవో సదాశివరావు, సూపర్‌వైజర్లు జె వెంకటేశ్వరరావు, పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ శాయిరెడ్డి, సెక్రటరీ నర్సింహా, ఎంఎల్‌హెచ్‌పి కుమారి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయండి



*బోనకల్, అక్టోబర్ 04, ప్రభాతవార్త*

ఈ నెల 10 ఖమ్మంలో జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ కోరారు. బోనకల్‌లోని వీర తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో డివైఎఫ్ఐ మండల ముఖ్యకార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువజన సమస్యల పరిష్కారినికై అక్టోబర్ 10న ఖమ్మంలో పెవిలియన్ గ్రౌండ్ నుండి పాత కలెక్టరేట్ వరకు జరిగే మహా ప్రదర్శన, ధర్నాను జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఖమ్మం జిల్లాలో మిని పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలని, నిరుద్యోగ భృతి రూ.10వేలు ఇవ్వాలని, వెంటనే విధి విధానాలు ప్రకటించాలని, ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన యువతకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని, మోగా డిఎస్సీ నిర్వహించాలని, డిఎస్‌పిఎస్‌సి బోర్డును ప్రక్షాళన చేయాలని, ఖమ్మం జిల్లాలో జనరల్ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో శ్వేత పత్రం విడుదల చేయాలని, జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు యువతకు అవకాశాలు కల్పించాలని ఇలా అనేక సమస్యలపై జరిగే మహా ప్రదర్శన, ధర్నాను యువతి, యువకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు అనంతరం కపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నరష్, రమేష్, కిరణ్, గోపి, వంశీ, మస్తాన్, అంజనేయులు, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## తపాల ఉద్యోగుల డిమాండ్స్ నెరవేర్చాలి

*గూడూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త*

పోస్టల్ ఉదో ్యగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా గ్రామీణ ఢాక్ సేవక్ యూనియన్, నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ్ ఢాక్ సేవక్స్ ఇచ్చిన ఒక రోజు సమె ్మ పిలుపులో తపాలా ఉదో ్యగులు బుధవారం సబ్‌పోస్టాఫీస్ వద్ద నిరసన వ్యక్తం చేసారు. తమ విధులను బహిష్కరించారు.




## రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలి

- సంక్షేమ పథకాలన్నీటిన వర్తింపజేయాలి
- ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన ఆశాలు

జూలూరుపాడు, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:



ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలన్నింటినీ వర్తింపజేయాలని ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్‌ను ఆశాలు కోరారు. గిరిజన ప్రాంతంలో గత 32 సంవత్సరాలుగా, మైదాన ప్రాంతంలో గత పది సంవత్సరాలు పనిచేస్తున్న తమకు ప్రభుత్వం ఆదుకోవాలని ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు పూనెం రూస్సీ అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రాన్ని అందించారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఒక కుటుంబం బతకాలంటే కనీసం నెలకు రూ.26 వేలు వేతనం ఇవ్వాలని, కానీ ఇది ఎక్కడ అమలు జరగడం లేదని, వెంటనే ఆశాల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీలిమ, వసుంధర, లక్ష్మీదేవి, లక్ష్మీ, బీమిలి, రామిని పాల్గొన్నారు.

## రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థిగా యెర్రా కామేష్

- హర్షం వ్యక్తం చేసిన బీఎస్పీ శ్రేణులు

పాల్వంచ, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థిగా స్థానికుడు న్యాయవాది నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసే యెర్రా కామేష్‌ను ఎంపిక చేయడం పట్ల బీఎస్పీ శ్రేణులు సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. బీఎస్పీ పట్టణ అధ్యక్షుడు కొల్లపుడి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో కామేష్‌ను ఘనంగా సన్మానించారు. కొత్తగూడెం అభ్యర్థిగా కామేష్ పేరును అధిష్టానం ప్రకటించిన వెంటనే పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆనందోత్సాహాలతో పాల్వంచ, కొత్తగూడెం పట్టణాల్లో ర్యాలీలు నిర్వహించాలని చెప్పారు. ప్రధాన కూడలిలో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించడం, బాణసంచా కాలుస్తూ తమ ఆనందాలను వ్యక్తం చేయడం చేశారన్నారు. మరికొద్ది నెలల్లో జరిగే ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి కామేష్‌ను తప్పకుండా గెలిపించుకొని అసెంబ్లీకి పంపించేంత వరకు విశ్రమించేది లేదని అన్నారు. అధికార పార్టీ ఆగడాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ నిరంతరం ప్రజల మధ్యలో ఉండే కామేష్‌కు టిక్కెట్ ఇవ్వడం పట్ల పార్టీ రాష్ట్ర చీఫ్ బీఎస్పీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు పార్టీ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి రమణి, కేతిని కుమారి, కాటబోయిన వసుంధర, ఎర్రంశెట్టి రాజేశ్వరి, బానోత్ భానుమతి, ఏదెల్లి మార్తమ్మలు పాల్గొన్నారు.



# మండలంలో ఎమ్మెల్యే రాములు నాయక్ పర్యటన

- క్రీడా సామాగ్రి, బతుకమ్మ చీరెల పంపిణీ
- సీసీ రోడ్లకు శంకుస్థాపన

జూలూరుపాడు, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:



జూలూరుపాడు మండలంలో బుధవారం వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్డు మాచినేనిపేట , తవిసిగుట్ట, కాకర్ల గ్రామాల్లో రూ.4.96 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం మండల కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కల్యాణ మంటపంలో ప్రభుత్వం మహిళలకు దసరా కానుకగా ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరెలను లబ్దిదారులకు పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీలకు క్రీడా సామాగ్రి నలుగురికి సీఎం సహాయనిధి చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఆర్ఎస్ నాయకులు ఎల్లంకి సత్యనారాయణ, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు, జెడ్పీటీసీ కళావతి, ఎంపీపీ లావుడ్యా సోనీ, శివాలయం చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ గాదె నిర్మల, ఎంపీటీసీ పెండ్యాల రాజశేఖర్, పొన్నెకంటి సతీష్‌కుమార్, సున్నా రంగారావు, సర్పంచ్ కిషన్, వేల్పుల నరసింహారావు, సర్పంచ్ గలిగె సావిత్రి, మోదుగు రామకృష్ణ, ధర్మ, కిరణ్‌లు పాల్గొన్నారు.

# మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

- పూల వర్షంతో మెచ్చాకు స్వాగతం పలికిన మహిళలు
- రూ.10 కోట్ల పైగా పనులకు శంకుస్థాపన

చంద్రుగొండ, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:



జనం మెచ్చాను మెచ్చుకునే విధంగా మండలాన్ని ఇప్పటికే కోట్ల రూపాయలతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న దానిలోనే భాగంగానే మండల అభివృద్ధి కోసం రూ.10 కోట్లకు పైగా నిధులతో బుధవారం మండలంలోని పలు అభివృద్ధి పనులకు గాను ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు శంకుస్థాపన చేసారు. పార్టీ మారే ముందు నియోజకవర్గాన్ని



అభివృద్ధి చేసేందుకు పార్టీ మారుతున్న అన్న మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే మెచ్చను జనం మెచ్చుకునే విధంగా మండలాన్ని అభివృద్ధి చేస్తున్న మెచ్చకు మండలంలోని ఆడపడుచులు ఏ గ్రామంలో లోనికి వెళ్లిన గజమాలలు పూలమాలలు హారతులు పూల వర్షంతో పుష్పగుచ్ఛాలతో అపురూపంగా స్వాగతం పలుకుతున్న తీరే నిదర్శనం. అందులోనే భాగమే చంద్రుగొండ ప్రధాన సెంటర్ నుంచి జూలూరుపాడు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా లంకలవాగు వరకు సైడ్ డ్రైనేజీ మూడు కోట్ల 12 లక్షల రూపాయల పనులకు బుధవారం ఆయన భూమిపూజ చేశారు. అనంతరం పోకలగూడెం, బాల్యతండా గ్రామాల మధ్య బ్రిడ్జి కోసం కోటి 65 లక్షలు. అదే విధంగా పోకలగూడెం నుంచి వంకనంబర్ వరకు ఐటీడీఏ నిధుల ద్వారా బీటీ రోడ్డు కోసం రెండు కోట్ల 85 లక్షల రూపాయలు మంగయ్యబంజర్ గ్రామంలో ఆర్అండ్‌బీ బీటీ రోడ్డు కోసం కోటి 56 లక్షలు గానుగపాడు అన్నారం తండా గ్రామాల మధ్యలో బ్రిడ్జికి గాను రెండు కోట్ల 70 లక్షలు రూపాయలు పనులకు మెచ్చ నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఇటీవలే తిప్పనపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రామిశెట్టి శ్రీదేవి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అదే విధంగా అదే గ్రామంలో షేక్ ముజాహిత్, సయ్యద్ బాజీ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి పిల్లలకు ఆర్థిక సాయం చేశారు. మహ్మద్‌నగర్ గ్రామాలు పలు కుటుంబాలను టీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పత్తిచేనులో పనిచేస్తున్న కూలీలతో ఎమ్మెల్యే కాసేపు మెచ్చటించడంతో ఆ ఆనందంలో ఎమ్మెల్యేను శాలువతో ఘనంగా సన్మానించి మళ్లీ ఎమ్మెల్యేగా మీరే రావాలి, ఎమ్మెల్యే మెచ్చ అంటూ జనం మెచ్చే మెచ్చ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మెచ్చ మాట్లాడుతూ... మన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే మళ్లీ బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి రానందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత అన్ని కులాల వారిని సమానంగా పలు రకాల సంక్షేమ పథకాలతో ఆదుకున్న ఏకైక సీఎం కేసీఆర్ అన్నారు. ఆయన చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి నియోజకవర్గ అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పార్టీ మారి నియోజకవర్గంలో అన్ని మండలాలను అభివృద్ధి చేసి చూపాను అన్నారు. అందులోనే భాగంగానే చంద్రుగొండలో ఐదేళ్ల క్రితం ఎలా ఉందో ఇప్పుడు లా ఉందో ప్రజలు చూస్తూనే ఉన్నారన్నారు. మండలంలోని ఏ ఊర్లో చూసినా సీసీ రోడ్లతో ప్రజలు కాళ్లకు అంటుకుండా సీసీ రోడ్లపై తిరుగుతున్నారన్నారు. ఇప్పటికే చంద్రుగొండ మండలాన్ని కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని అన్నారు. కొన్ని ఏండ్ల నుంచి పేరుకుపోయిన జూలూరుపాడు రోడ్డుకు ఇరువైపులా సైడ్‌డ్రైనేజీ, గానుగపాడు అన్నారం తండా గ్రామాల మధ్యలో ఉన్న బ్రిడ్జి అదే విధంగా పోకలగూడెం బాల్యతండా గ్రామాల మరోబ్రిడ్జిలతో పాటు మారుమూల గ్రామాలకు సైతం బీటీ రోడ్లు వేసి ప్రజలకు సౌకర్యం చేయనున్నామన్నారు. మండలాన్ని మరింత అభివృద్ధి చేసి చూపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలోని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దారా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఉపదల ఏడుకొండలు టౌన్ అధ్యక్షులు సూర వెంకటేశ్వర్లు, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ వెంకటనారాయణ, గానుగపాడు సొసైటీ డైరెక్టర్ ఉన్నం నాగరాజు, సత్తి నాగేశ్వరరావు, మారుతి సత్యనారాయణ, ఉగ్గం శ్రీను, గద్దం శ్రీను, టీఆర్ఎస్‌నాయకఉలు పాల్గొన్నారు.



# ఆడపడుచుల ఆత్మగౌరదానికి ప్రతీక బతుకమ్మ

## మంత్రి దయాకర్ రావు రూ.354 కోట్లతో బతుకమ్మ చీరలు

తొర్రూరు/ తొర్రూరు రూరల్,అక్టోబర్ 04,ప్రభాతవార్త

ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని,ఈ పండుగకు కానుకగా సీఎం కేసీఆర్ చీరలు అందిస్తున్నారని రాష్ట్ర పంచాయ తీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని ఎల్ వై ఆర్ గార్డెన్‌లో మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీని అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి మంత్రి దయాకర్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బతుకమ్మ చీరల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.354 కోట్ల నిధులను విడుదల చేసిందన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగను పురస్కరించుకొని రాష్ట్రంలోని నిరుపేద ఆడబిడ్డలకు చీరలను పంపిణీ చేస్తున్నదని తెలిపారు.18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకి చీరలను పంపిణీ చేస్తుండగా,రాష్ట్రంలో



సగటున ప్రతి సంవత్సరం కోటి మందికిపైగా ఆడబిడ్డలకు లబ్ధి చేకూరుతున్నదన్నారు. జరీతో పాటు వివిధ రంగుల కాంబినేషన్‌తో 250 డిజైన్లలో ఆకర్షణీయంగా చీరలను తయారు చేయించిదని,విశ్వవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ వేడుకలు ప్రతీకగా నిలిచాయన్నారు.మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే ఈ పండుగకు ఆడ బిడ్డలందరూ కొత్త చీరలు ధరించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ 2017 నుంచి బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు.చీర విలువ చూడకుండా ఇచ్చిన కానుకను అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నర్సింగరావు, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మున్సిపల్ కమిషనర్ సరస్వతి,మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్ రావు,వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు,కౌన్సిలర్లు తూర్పాటి సంగీత,పేర్ల యమునా,ధరావత్ సునీత, దొంగరి రేవతి,చకిలేల అలివేలు,కర్నే నాగజ్యోతి ,బిజ్జాల మాధవి,గుగులోత్ శంకర్, కోఆప్షన్ సభ్యులు జలకం శ్రీనివాస్,జలీల్,కుర్ర కవిత, నాయకులు దొంగరి శంకర్,కుర్ర శ్రీనివాస్, జై సింగ్ నాయక్,బిజ్జాల అనిల్,కర్నే నాగరాజు, తూర్పాటి రవి,పేర్ల జంపన్న, మనిరాజ్, ముద్దసాని సురేష్, పాల్గొన్నారు.

# ఇంటింటికి బిజెపి సంక్షేమ పథకాలు

## కేంద్ర ప్రభుత్వం నిధులతో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు
## నిధులు కేంద్ర ప్రభుత్వానివి ప్రచారం రాష్ట్ర ప్రభుత్వానివి
## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

వరంగల్ అక్టోబర్ 04 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. బుధవారం వరంగల్ తూర్పు 41వ డివిజన్ అధ్యక్షులు పొడిశెట్టి శ్రీనివాస్ ఆద్వర్యంలో నిర్వహించిన ఇంటింటికి బిజెపి కార్యక్రమంకు ముఖ్య అతిదిగా కుసుమ సతీష్ బాబు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ అభివృద్ధికోసం విడుదల చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని అన్నారు. రాష్ట్ర ప్రజలకు రైతులకు నిరుద్యోగులకు చేయూతను ఇచ్చే కేంద్ర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం కావాలనే మరుగున పడేస్తుందని అన్నారు. వైద్య సేవల కోసం ఆయుస్మాన్ బారత్, గృహ నిర్మానాల కోసం అటల్ బిహారీ ఆవాస్ యోజన, వ్యాపారాల కోసం ముద్ర లోన్లు, అమృత్ స్మార్ట్ సిటీ లాంటి పథకాలు రాష్ట్రంలో అమలు కాకుండా బిఆర్ఎస్ అడ్డు కుంటుం దని అన్నారు. రాష్ట్ర ప్రజలు స్వతహాగా కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పట్ల అవగాహన పెంచుకుని ఆన్‌లైన్‌లో అప్లై చేసుకుని లబ్ధి పొందుతున్నారని తెలిపారు. పైగా తెలంగాణ ప్రభుత్వం కావాలనే కేంద్ర ప్రభుత్వంపై నిధులు ఇవ్వడం లేదని విష



ప్రచారం చేస్తుందని ప్రజలు గమనిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీకి రోజలు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునా రెడ్డి, ఐటి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్, వరంగల్ ధళిత మోర్చా ఉపాధ్యక్షులు పోలెపాక జనార్ధన్, భైరి నాగరాజు, మైధం వీరస్వామి, పెండ్యాల రమేశ్, మైదం సుధర్శన్, భైరి మురళీ కృష్ణ, జిల్లా డివిజన్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ పార్టీలో పలువురి చేరికలు

## కండువా కప్పి ఆహ్వానించిన సీతక్క

**ములుగు, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** వెంకటా పూర్ మండలం పాపయ్య పల్లె, నర్సింగా పూర్ గ్రామానకి చెందిన పలువురు బిఆర్ఎస్ నుండి కాంగ్రేస్ పార్టీలో చేరినట్లు ఆ పార్టీ శ్రేణులు తెలిపాయి. పాపయ్య పల్లె గ్రామానికి చెందిన అజ్మీర సమ్మయ్య, అజ్మీర సుశీల,



పోరిక నాగేందర్, పోరిక రాజేందర్, గుగులోతు శ్రీను, భూక్య కవిత, ధరంసోతు లక్ష్మీ, పోరిక రుక్కమ్మ, పోరిక లక్ష్మీ, పోరిక రాజమ్మ, బోడ స్వరూప, మాలోతు వాలు నాయక్, అజ్మీర విజేందర్‌లు, నర్సింగాపూర్ గ్రామానికి చెంది మత్స్య సొసైటీ చైర్మన్ సాద శంకర్, సాద సారయ్య, రత్నం సమ్మయ్య, రజనీ కాంత్, మారపెల్లి సమ్మయ్య, కొలుగురు కుమార్, రత్నం రత్నాకర్ తోటు సమారు 120 మంది చేరినట్లు తెలిపారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, మాజీ మార్కెట్ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, కిసాన్ కాంగ్రేస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, ఎండీ. చాంద్ పాషా, నాయకులు బండి శ్రీనివాస్, సుమన్ రెడ్డి, ఎంపీటీసీ లంబాడీ భాస్కర్, నాయకులు కట్టెకోళ్ల వెంకటేశ్, వక్కల నర్సయ్య, కొండ తిరుపతి, మైస ప్రభాకర్, బోడ రాములు, వసీం తదితరులు పాల్గొన్నారు.

# తండా బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

రాయపర్తి, అక్టోబర్ 4, ప్రభాతవార్త

నేడు మండలంలోని పలు తండాలలో నిర్వహించే తండా బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ఎన్నికల ఇన్చార్జి గుడి గోపాలరావు అన్నారు.బుధవారం మండలంలోని జయరామ్ తండా(ఎస్) గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన,ప్రారంభోత్సవాలను రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతలు మీదుగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్, జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, రైతు బంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ అధికార ప్రతినిధి సంతోష్ గౌడ్, మండల నాయకులు ఎలామంచి శ్రీనివాస్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాట్రపల్లి ఉప సర్పంచ్

## -పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి

రాయపర్తి, అక్టోబర్ 4, ప్రభాతవార్త



మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ఉప సర్పంచ్ కందుకూరి రేణుకయాకయ్య బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి,గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో కొత్తగా చేరిన వారికి సమూచిత స్థానం కల్పిస్తామని వారికి మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మండల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి యండి అన్వర్, రైతు కన్వీనర్ కత్తి యాకయ్య, ఎస్ఎంసి చైర్మన్ గుమ్మడిరాజు, సోషల్ మీడియా అధ్యక్షుడు చెనబోయిన యాకయ్య, మాజీ అధ్యక్షుడు కత్తి సోమన్న, గ్రామ ముఖ్య నాయకులు మండల ఎల్లయ్య, బోనగిరి సమ్మయ్య, కత్తి వెంకన్న, ముప్పిడి సంజీవ(పెద్ద), ముప్పిడి రమేష్, ముప్పిడి సంజీవ(చిన్న),ఎదురూరి సారయ్య, చెనబోయిన సురేష్ పాల్గొన్నారు.

# ముందస్తు అక్రమ అరెస్టులు అప్రజాస్వామిక చర్య

గార్ల, అక్టోబర్4 ప్రభాతవార్త:



కార్మికుల సమ్మెహక్కులను కాలరాస్తు అంగన్‌వాడీలను ముందస్తుగా పోలీస్‌లతో అరెస్ట్ చేయించడం ప్రభుత్వ అప్రజాస్వామిక చర్య అని సిఐటియు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) ఆద్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా హైదరాబాద్‌లోని ఇంధిరాపార్కులో బుధవారం జరిగే దర్నాకు వెళ్తున్న అంగన్‌వాడిలను ముందుస్తుగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా ఆయన పోలీస్ అదుపులో ఉన్న అంగన్‌వాడిలను పరామర్శించి మాట్లాడుతు అంగన్‌వాడిల సమస్యలను పరిష్కారించాలని సమ్మెనోటీసు ఇచ్చి గత33రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని, ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడి సమస్యల పరిష్కారానికి ముందుకురావాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడి యూనియన్‌నాయకులు బి,కృష్ణకుమారి, వి.సుజాత, జి.సరిత, రోజారాణి, కోటమ్మ, భారతి, రుక్కమ్మ, ఆయాలు, తదితరులు అరెస్టైన వారిలో ఉన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన ఉండాలి

మంగపేట అక్టోబర్04, ప్రభాతవార్త

ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరిలో అవగాహన ఉండాలని, అదే విధంగా నియంత్రణపై కూడా అవగాహన ఉండాలని మంగపే ఎస్ఐ రవికుమార్ అన్నారు. మంగపేట మండల కేంద్రంలో ఉన్న శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో బుధవారం ఈకార ్యక్రమాన్ని నిర్వహించారు. మంగపేట మండల కేంద్రంలో ప్రతీ నెల మొదటి బుధవారం సైబర్ జాగృతీ దివాస్ నిర్వహించడానికి తెలంగాణా రాష్ట్ర సైబర్ సెక్యురిటీ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది దీనిలో బాగంగా దీనిలో బాగంగా మంగపేట ఎస్ఐ గోదారి రవికుమార్ హాజరై మాట్లాడారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరగాళ్ళు అనిన మార్గాలను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడుతున్నారని, ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా తగిన మూల్యం చెల్లించు కోక తప్పదని దీనిపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని ఆయన సూచించారు.

# సైబర్ నేరాలపట్ల అవగాహన కలిగి ఉండాలి

**- డీఎస్పీలు కృష్ణయ్య, రెహమాన్**




**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా సైబర్ క్రైమ్స్ డీఎస్పీ కృష్ణయ్య, కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్‌లు అన్నారు. సైబర్ జాగరుకతా దివస్ సందర్భంగా సింగరేణి మహిళా కాలేజీలో విద్యార్థులకు సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కల్పించారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరగాళ్లు ఎన్నో రకాలుగా అమాయక ప్రజల నగదును దోచుకుంటున్నారని, సైబర్ నేరాల బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందని అన్నారు. అందుకే ప్రతీ ఒక్కరూ సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతీ జిల్లాలో సైబర్ నేరాలను నియంత్రించేందుకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతీ ఒక్కరూ తమ బంధువులు, స్నేహితులు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పిస్తూ బాధ్యతగా మెలగాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో సెల్‌ఫోన్‌ల వల్ల ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్‌ఫోన్ వినియోగించడం పట్ల ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కష్టపడి సంపాదించుకున్న డబ్బును ఎవరో తెలియని నేరస్తుడు సాంకేతికతను, ప్రజల అమాయకత్వాన్ని ఉపయోగించుకొని సైబర్ నేరగాళ్ల రూపంలో దోచుకుంటున్నారని అన్నారు. షీటీమ్స్ ఎస్సై రమాదేవి, సైబర్ క్రైమ్స్ సీఐ జితేందర్, షీటీమ్స్ ఇంచార్జి సీఐ సతీష్, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శారద పాల్గొన్నారు.






# ప్రభుత్వం ప్రకటించే పథకాలతో భూ ప్రకంపనలు సృష్టిస్తాం

**- అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లులాంటివి**

**- పోడు వ్యవసాయదారులకు పట్టాలిచ్చాం**

**- ఈనెల 16న వరంగల్ సభలో ఎన్నికల మ్యానిఫెస్టో**

**- వేపకుంట్ల, గణేశ్వరం సభల్లో మంత్రి పువ్వాడ**

**రఘునాథపాలెం అక్టోబర్ 04, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎనికల నోటిపికేషన్ గడువు సమీపిస్తున్న తరుణంలో ముఖ్య మంత్రి కేసిఆర్ చెప్పిన వన్నీ చేసిన ప్రభుత్వం ప్రకటించే పథకాలు ప్రతిపక్షాల కాళ్లకింద భూ ప్రకంపనలు సృష్టిస్తాయని రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. బుధవారం రాత్రి ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలం వేపకుంట్ల, గణేశ్వరం గ్రామాల్లో అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు అనంతరం జరిగిన సభల్లో మాట్లాడుతూ రాత్రి వేళ అయినప్పటికి ఈ రెండు గ్రామాల్లో దళితులు, బంజారాలు పెద్ద ఎత్తున స్వాగతించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సియం కేసిఆర్ దేశంలో ఎక్కడా లేని పథకాలు అందిస్తున్నారని ప్రతిఒక్క పథకం నిర్విరామంగా కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. అదే నిబద్ధతో వరంగల్ లో విడుదల చేయనున్న డిక్లరేషన్ ప్రతిపక్షాల కళ్ళ బైర్లు కమ్ముతాయని హెచ్చరించారు. ప్రజల భవిష్యత్‌కు బాటలు పడాలంటే రాబోయే ఎన్నికలలో మాయమాటలు చెప్పి కన్నీరు కార్చే వారి మాటలకు కరిగి పోవద్దన్నారు. మహిళలకు ఈ గ్రామాలలో బతకమ్మ చీరలను పంపిణీ చేసి పంచాయితీకి ఒకటి చొప్పున మంజూరైన గ్రామీణ క్రీడా క్రికెట్ కిట్‌లను యువతకు అందచేశారు. వేపకుంట్ల, గణేశ్వరం గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులు హైమాస్ట్ లైట్లను ప్రజలతో కలిసి వారి సమక్షంలో ప్రారంభించారు. గణేశ్వరం లో సిసి రోడ్లు కొత్తగా మంజూరైన హైమాస్ట్ లైట్లను కూడా మంత్రి ప్రారంభోత్సవం చేశారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లలాంటివని రైతులకు, కనీస ఈ సభల్లో కూడా రాత్రి పొద్దుపోయినప్పటికి మంత్రి ప్రసంగిస్తు వ్యవసాయ అవసరానికి అవసరమగు రుణమాఫీ, రైతుబంధు, రైతుభీమా అమలుచేయడం వల్ల రైతుల ఆత్మహత్యలు తగ్గాయని గుర్తుచేశారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న వారి భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసిఆర్‌కే దక్కిందన్నారు. ప్రతి ఇంట్లో ఏదోఒక సంక్షేమ పథకం పొందుతున్న ప్రజలు త్వరలో జరిగే ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలన్నారు. ఈ సభల్లో సర్పంచ్‌లు దారా శ్యాంసుందర్, యాసా నీలిమ ఎంపిటిసి ఉప్పెర్ల వనజకొండల్రావు, ఎంపిపి గౌరి, జడ్‌పిటిసి ప్రియాంక మాజీ జడ్‌పిటిసి కుర్రా భాస్కర్రావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాసా రామారావు, ఎంపిడివో రామకృష్ణ, తాహసీల్దార్ లూథర్‌ప్రాన్సిస్, ఎఇ కొత్తపల్లి ఆదిత్యరాజు, ఉపసర్పంచ్ స్వాతి డిఆర్‌డివో విద్యాచందన తదితరులు పాల్గొన్నారు.





# నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి

**- డీఎల్‌పీవో రాజీవ్‌కుమార్**



**చుంచుపల్లి, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:** వారం రోజుల్లో ఇంటి పన్నులు నూరుశాతం పూర్తి చేయాలని డీఎల్‌పీవో రాజీవ్‌కుమార్ అన్నారు. చుంచుపల్లి మండలంలో అందరూ పంచాయతీ కార్యదర్శులు, గుమస్తా, బిల్ కలెక్టర్లతో డివిజనల్ పంచాయతీ అధికారి రాజీవ్‌కుమార్ సమీక్షించారు. సిబ్బంది జీతాలు, ట్రాక్టర్ ఈఎంఐ, విద్యుత్ బకాయిలను ప్రతీ నెల 3వ తేదీలోపు చెల్లించాలని అన్నారు. ఇంటి పన్నులు ఈ వారం రోజుల్లో నూరుశాతం వసూలు చేసేందుకు ఆదేశాలు జారీ చేశారు. వైకుంఠధామం, డంపింగ్‌యార్డు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, నర్సరీలు నిర్వహణ, గ్రామ పంచాయతీ సమావేశాలు, గ్రామసభల నిర్వహణ, పారిశుధ్య పనులు క్రమం తప్పకుండా నిర్వహించేందుకు గాను తగిన సూచనలు జారీ చేశారు. అన్ని పంచాయతీల్లో ఉదయం 8 గంటలకే కార్యదర్శులు విధులకు హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మండా మంగమ్మ, ఎంపీవో గుంటి సత్యనారాయణ, అందరూ పంచాయతీ కార్య దర్శులు, బిల్ కలెక్టర్లు, గుమస్తాలు పాల్గొన్నారు.



# ఆసరా పింఛన్లు, రేషన్ కార్డులు తక్షణమే ఇవ్వాలి

**కొత్తగూడెం మున్సిపాలిటీ, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:** ఆసరా పింఛన్లు, రేషన్ కార్డులు తక్షణమే ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న కల్యాణలక్ష్మీ చెక్కులు అందించాలని సీపీఐ నేత మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 23వ వార్డు కూలీలైన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత అనేక సంవత్సరాలుగా ధరఖాస్తులు చేసుకొని ఎదురుచూస్తున్న పేదలందరికీ వితంతు, వృద్దాప్య, వికలాంగ, ఒంటరిమహిళ, పింఛన్లు, రేషన్ కార్డులు తక్షణం ఇవ్వాలని అన్నారు. గత ఐదారు సంవత్సరాలుగా ఒక కొత్త రేషన్ కార్డు కూడా ప్రభుత్వం ఇవ్వలేదని రేషన్ కార్డుల్లో పేర్లు యాడింగ్‌కు ఆన్‌లైన్ చేసుకున్న వారంతా రేషన్ కార్డుల్లో పేర్లు యాడ్ కాక, బియ్యం రాక నానా ఇబ్బందులు పడుతున్నారని, రేషన్ కార్డులు కొత్తవి ఇవ్వకపోగా ఉన్న పేర్లను ఏ విధంగా తొలగించాలని ప్రభుత్వం కేవైసీ ద్వారా ప్రతీ ఒక్కరు సంతకాలు చేయాలని నిబంధనల పెట్టి ఇస్తున్న బియ్యాన్ని మిగిల్చుకోవడానికి పన్నాగం పన్నిందని విమర్శించారు. ఈ సమావేశంలో బుచ్చిరాములు, కందుల జ్ఞానయ్య, కత్తెర రవీందర్, గద్దం రాజయ్య పాల్గొన్నారు.



# కేసీఆర్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు

**ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని సంగెం గ్రామం నుంచి సంగెం వొద్దు వరకు రూ.20 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం వనమా శంకుస్థాపన చేశారు. బీఆర్ఎస్ సర్కార్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను సీఎంగా, తనను ఎమ్మెల్యేగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఎంపీడీవో అప్పారావు, పంచాయతీ డీఈ సత్యనారాయణ, ఏఈ అనిల్, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీపీ మడివి సరస్వతి, సర్పంచ్ మక్బూల్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, వర్కింగ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, మల్లెల శ్రీరాంమూర్తి, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, పెద్దమ్మగుడి డైరెక్టర్లు బేతంశెట్టి విజయ్, కాటారావు లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ పోలెబోయిన వీర్రాజు, బీఆర్ఎస్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దాసరి నాగేశ్వరరావు, కందుకూరి రాము, దుర్గాప్రసాద్, దారా చిరంజీవి, సత్యనారాయణ, గంగుల వెంకటేశ్వరరెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఫంక్షన్ హాళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



పాల్వంచ రూరల్, అక్టోబర్ 4 - ప్రభాతవార్త: మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం పెద్దమ్మతల్లి గుడి ఆవరణలో దేవస్థాన నిధులతో నిర్మాణం చేసిన 700 కెపాసిటీ, 500 కెపాసిటీ కిలిగిన ఏసీ ఫంక్షన్ హాళ్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. తొలుత దేవస్థాన సంప్రదాయం ప్రకారం వేద పండితులు, అర్చకులు, ఈవో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకొని ఎమ్మెల్యే పూజలు చేశారు. అనంతరం ఆవరణలో నిర్మిస్తున్న అన్నదాన సత్రం, కమ్యూనిటీ హాల్ నిరానమణ దాత నూతక్కి శ్రీనివాసరావును ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమీషనర్ రామకృష్ణారావు, ఖమ్మం జిల్లా సహాయ కమీషనర్ సులోచన, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి రజనీకుమారి, మల్లూరు దేవస్థానం ఈవో సత్యనారాయణ, కొత్తగఊడెం డివిజన్ పరిశీలకులు బేల్‌సింగ్, భద్రాచలం డివిజన్ పరిశీలకులు వెంకటేశ్వర్లు, ఖమ్మం డివిజన్ పరిశీలకులు సమత, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మహిపతి రామలింగం, ధర్మకర్తలు పాల్గొన్నారు.

## మండలంలోని క్రీడాప్రాంగణాలకు కేసీఆర్ కిట్ల పంపిణీ

చుంచుపల్లి, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:



క్రీడా ప్రాంగణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే సరఫరా కాబడిన కేసీఆర్ కిట్లను చుంచుపల్లి మండలం ఎంపీపీ బదావత్ శాంతి, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, జెడ్పీ సీఈవో విద్యాలత, మండలంలోని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు పంపిణీ చేశారు. క్రీడలు వాటి ప్రాముఖ్యతపై మాట్లాడారు. ఎంపీడీవో మంద మంగమ్మ, ఎంపీవో గుంటి సత్యనారాయణ, సర్పంచ్‌లు మాలోత్ ధనలక్ష్మి, మోతి పద్మ, కాశీ విశ్వనాథం, అందరూ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరెలు పంపిణీ

చంద్రుగొండ, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమం బుధవారం స్థానిక రైతు వేదికలో అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు చేతుల మీదుగా అధికారులు లబ్ధిదారులకు అందజేస్తున్నారు. మండలానికి మొత్తం 6944 చీరెలు రాగా వాటిని పంచాయతీల్లోని సెక్రటరీ, రేషన్‌డీలర్ల నుంచి అర్హులైన వారందరికీ అందజేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రతీ గ్రామంలోని క్రీడా మైదానం ప్రారంభించి ప్రభుత్వం క్రీడాకారులు ఆడుకునేందుకు వివిధ కిట్లను అందజేస్తున్నారు. మండలంలోని ఇప్పుడు 16 కిట్లు వచ్చినట్లు చెప్పారు. బతుకమ్మ చీరెలు పంపిణీ చేసేందుకు వచ్చిన ఎమ్మెల్యేను అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో రేవతి, తహసీల్దార్ సుల్తానా అక్బర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలు

జూలూరుపాడు, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:




అటవీశాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారం జూలూరుపాడు అటవీశాఖ ఉదయం జూలూరుపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అటవీ సిబ్బందిచే పాఠశాల నుంచి మెయిన్‌రోడ్, చంద్రుగొండ క్రాస్‌రోడ్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ మానవహారం ఏర్పాటు చేసి తదుపరి ర్యాలీ స్థానిక అటవీశాఖ కార్యాలయం వరకు నిర్వహించి అక్కడ ముగించడం జరిగింది. తదుపరి మద్యాహ్నం గుండెపుడి ఉన్నత పాఠశాల విద్యార్థులను బస్సు ద్వారా కనకగిరి రిజర్వు ఫారెస్టునకు తీసుకెళ్లి అక్కడ గుండెపుడి బీట్‌లో ప్లాంటేషన్, సహాజ అటవీ, అటవీ జంతువుల అభివృద్ధికై అక్కడ చేసిన నీటి కుంటలు, చలమలు గడ్డి మైదానాలు వాటర్ సాసర్ పిట్స్, మెడిసినల్ ప్లాంటేషన్లను ప్రత్యక్షంగా చూపించి వారికి వన్యప్రాణులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్‌వోలు ధనలక్ష్మి, లక్ష్మీనర్సు, ఎఫ్‌బీవోలు నర్సింహారావు, జే.కిషన్, డి.కిషన్, చింతా వెంకటేశ్వర్లు, రహీం, హెచ్‌ఎం లక్ష్మీనర్సయ్య, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.




## సీఈఐఆర్ ద్వారా సెల్‌ఫోన్ అందజేత

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:



గత నెల 28వ తేదీన ఎస్‌కే అన్వర్ అనే వ్యక్తి తన మొబైల్‌ను భజనమందిర్ రోడ్‌లో పోగొట్టుకున్నాడు. అయితే తన సెల్‌ఫోన్ పోయిందని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు ట్రేస్ చేసి బుధవారం నాడు ఆ మొబైల్‌ను సదరు వ్యక్తికి త్రీటౌన్ సీఐ చేతుల మీదుగా అందించారు.

## రాబోయే ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తుంది

పాల్వంచ, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:




రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తున్నందున కొత్తగూడెంలో కూడా జనసేన పార్టీ పోటీలో ఉంటుందని జనసేన నియోజకవర్గ ఇంచార్జి వేముల కార్తీక్ అన్నారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో 32 స్థానాల్లో పార్టీ పోటీలో ఉంటుందని, భవిష్యత్తులో టీడీపీ పొత్తులు ఉండేఅవకాశం ఉండొచ్చని, అలాగే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత పవన్ కల్యాణ్ వారాహి యాత్ర కూడా కొత్తగూడెంలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవా గౌడ్, ముత్యాల బ్రహ్మం, భాస్కర్, మార్గం సందీప్, ఖాసీం, ప్రసాద్‌గౌడ్, రాకేష్, సాయిగౌడ్‌లు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను కలిసిన బీజేపీ నాయకులు

పాల్వంచ, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:

పాల్వంచ స్పాంజ్ ఐరన్ ప్లాంట్ ఎన్‌ఎండీసీ లిమిటెడ్ పునరుద్ధరించేందుకు కొత్తగూడెం పట్టణ బీజేపీ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ ఆధ్వర్యంలో బండి సంజయ్‌ను కలిశారు. ఎన్‌ఎండీసీ ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ, అధ్యక్షుడు బాలు నాయక్, కోటేశ్వరరావు, కాంతయ్య, రాజేశ్వరరావు 100 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ లేదా హాట్ రోలింగ్ మీల్ (స్పెషలైజ్డ్ స్టీల్ ఉత్పత్తి చేయుటకు) ప్రత్యక్షంగా వెయ్యి మందికి, పరోక్షంగా 800 మందికి ఉపయోగపడుతుందని, పార్లమెంట్ మెంబర్ బీజేపీ నేషనల్ జనరల్ సెక్రటరీ బండి సంజయ్‌ను కలిసి మెమోరాండం అందించారు.



# పోరాటాలతోనే అంగన్‌వాడీల సమస్యలపై సానుకూల స్పందన

### - సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటన

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:



తెలంగాణలో చరిత్ర తిరగరాసిన ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకత్వంలో అంగన్‌వాడీ జేఏసీకి అభినందనలు తెలిపారు. సీపీఐ నేత మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి చొరవతో మంత్రి హరీష్‌రావు, సత్యవతి రాథోడ్‌తో చర్చలకు పిలిచిందని, అంగన్‌వాడీ సమస్యలపై సానుకూల స్పందనతో సమ్మె విరమిస్తున్నట్లు చెప్పారు. చర్చలు సఫలం అయిందని, అంగన్‌వాడీల సమ్మెకు స్పందన లభించిందని అన్నారు. అంగన్‌వాడీలకు రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ రూ.2 లక్షలు, ఆయాకు రూ.లక్ష, ఐఆర్5 శాతం పెంపు, పీఆర్‌సీ వేతనం పెంపు, ఇన్సూరెన్స్ రూ.2 లక్షలు, వేసవి సెలవులు, మినీ అంగన్‌వాడీలను మెయిన్ టీచర్లుగా పదోన్నతి, అదనపు యాప్‌లు రద్దు చేస్తాం అని, పెండింగ్ ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్స్ ఇస్తామని హామీ ఇచ్చారని, సమ్మె కాలంలో 24 రోజులు వేతనం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. భవిష్యత్తులో అంగన్‌వాడీలను రెగ్యులర్ కోసం, కనీస వేతనం పెంపు, పెండింగ్ బిల్స్ కోసం తదితర మిగిలిన డిమాండ్ల సాధన కోసం కృషి చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జయ, సావిత్రి, జ్యోతి, రంగ లక్ష్మి, ఉపేంద్ర పాల్గొన్నారు.




## నేడు ప్రభుత్వ విప్ రేగా విస్తృత పర్యటన

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :



నేడు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మణుగూరు, పినపాక, కరకగూడెం అశ్వాపురం మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. తొలుత కరకగూడెం మండల అనంతరం పినపాక, ఆ తర్వాత మణుగూరు, అశ్వాపురం మండలాల్లో పర్యటించి రోడ్లు, కల్వర్టులు, నూతన భవనాల ప్రారంభోత్సవంతోపాటు క్రీడా సామాగ్రి పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వ విప్ రేగా పీఏ చంద హరికృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మణుగూరు ఎస్టీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పార్ట్‌టైమ్ అధ్యాపకులకు ఆహ్వానం

### -ప్రిన్సిపాల్ జి.స్వప్నకుమారి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :

మణుగూరు ప్రభుత్వ గిరిజన డిగ్రీ కళాశాల నందు వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టుల భర్తీకి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.స్వప్నకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిజిక్స్-1, బోటనీ-1, మాథమెటిక్స్-1 ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నెల 5 తేదీ నుండి 7 తేదీ వరకు ఆసక్తి, అర్హత కలిగిన వారు ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పీజీలో 55 శాతం ఉత్తీర్ణత కలిగి సెట్, నెట్, పీహెచ్‌డీ ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈనెల 9న ఉదయం 10 గంటలకు డెమో క్లాసుకు హాజరు కావాలన్నారు. ధరఖాస్తుదారులు ధృవీకరణ పత్రాల జిరాక్స్‌లు, ఫొటోలు తీసుకుని రావాలని పూర్తి వివరాలకు 7901097698, 9550406691 లను సంప్రదించాలని ఆమె తెలిపారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన జెడ్పీటీసీ

అశ్వాపురం,అక్టోబర్04,ప్రభాతవార్త.



మండలంలోని బట్టీలగుంపు, మిట్టగూడెం, కళ్యాణపురం పంచాయతీలలో 65లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 13సీసీరోడ్ల నిర్మాణ పనులకు బుధవారం జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ శంకుస్థాపనలు చేశారు. బట్టీలగుంపు మిట్టగూడెం సర్పంచులు బట్టా సత్యనారాయణ, పర్శిక రాజమ్మ,కళ్యాణపురం మిట్టగూడెం ఉపసర్పంచ్‌లు మేకల లక్ష్మణ్, రాజేశ్వర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్, వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, ఈదర సత్యనారాయణ, మామిళ్ళ నాగభూషణం, చిలకా వెంకట రామయ్య, ఏనుగుల సత్యనారాయణ,ఐతం సత్యనారాయణ, మామిళ్ళ రాము, మామిళ్ళ కనీష్,వార్డుసభ్యులు చల్లా రాజేష్,బానోత్ నాగేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పల్లె ధవఖానాలో ప్రసవం

### -తల్లీబిడ్డ క్షేమం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :



మణుగూరు పీహెచ్‌సీ పరిధిలో శివలింగాపురం పల్లె ధవాఖానాలో బుధవారం వసల ఆదివాసీ గ్రామం పెద్దిపెల్లికి చెందిన సునిత అనే మహిళ మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని డాక్టర్ అనూష తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ విధిగా ధవాఖానాకు రావాలని అన్ని రకాల పరీక్షలు చేయించుకుని ఆసుపత్రిలో కాన్పు జరిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. శివలింగాపురం ధవాఖానాలో గత నెల 5 సాధారాణ కాన్పులు జరిగాయని ఆయన తెలిపారు.

# గెలుపే లక్ష్యంగా పాదయాత్ర

### -మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :



కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం సమితి సింగారం పంచాయతీలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం 6 గ్యారంటీ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. మహాలక్ష్మీ, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, చేయూత వంటి 6 గ్యారంటీ కార్డులు ప్రజలకు అందజేయడం జరుగుతుందన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్ని వర్గాలకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవీ రావు, తాటి సావిత్రి, సామా శ్రీనివాసరెడ్డి, పాల్వంచ రాములు, తాటి బిక్షం, పుచ్చకాయల శంకర్, గోరంట్ల కనకయ్య, బి.వెంకట్రావ్‌గౌడ్, తరుణ్‌రెడ్డి, మాదాడి రాజేష్, టీవీ సుబ్బారెడ్డి, బల్లెం సురేష్, జనగాం కుమార్, తమ్మిశెట్టి సాంబ, టి.వెంకన్న, డి.మధుకుమార్, హరిశంకర్, సూర రాజు, నగేష్, ఎస్‌కే మైబూబ్, మానస, ఆదిలక్ష్మీ, శ్యామలా, అనిత, పద్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -మణుగూరు సీఐ ఏ.రమాకాంత్

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :



ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సైబర్ నేరాలు, ర్యాగింగ్ నిరోదక అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అన్ని అవసరాల కోసం టెక్నాలజీపై ఆధారపడుతున్న ఈ కాలంలో సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజల అవసరాలు, ఆశలను అసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు విజృంభిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉంటే ఆధునిక టెక్నాలజీ వినియోగంలో విజయవంతం అవుతారని లేనిపక్షంలో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. ర్యాగింగ్ పట్ల నిషేదం ఉందని విద్యార్థులు జూనియర్ విద్యార్థులను ఏరకంగా ఇబ్బందులకు గురిచేయరాదని, ఇబ్బందులకు గురి చేస్తే అనేక సెక్షన్ల ద్వారా తీవ్రంగా శిక్షించడం జరుగుతుందన్నారు. అనంతరం తహసీల్దార్ రాఘవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ ఓటు హక్కు వినియోగించి సమర్ధవంతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి

### -ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూధన్‌రెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :



మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కాంట్రాక్టర్ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూధన్‌రెడ్డి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు సూపరింటెండెంట్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ అనేక మార్లు సంబంధిత అధికారులు జిల్లా కలెక్టకు పెండింగ్ వేతనాలు ఇప్పించాలని వినతి పత్రాలు అందించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని 10 నెలల పెండింగ్ వేతనాలు కాంట్రాక్టర్ నుండి కాంట్రాక్టు వర్కర్లకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కాంట్రాక్టు వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ ఉద్యోగుల ఒక్కరోజు సమ్మె విజయవంతం

అశ్వాపురం,అక్టోబర్04,ప్రభాతవార్త.



అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ మరియు జాతీయ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్స్ ఖమ్మం డివిజన్ పిలుపుమేరకు బుధవారం గౌతమీ నగర్‌లోని పోస్ట్ ఆఫీస్ ముందు ఉద్యోగులు నిర్వహించిన దేశవ్యాప్త ఒక్కరోజు సమ్మె విజయవంతం అయింది.సమ్మెరోజున బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు ఆర్.ఐ.సి.టి మిషన్లు ఓపెన్ చేయరాదని,బ్రాంచ్ నుండి బా గులు పంపకూడదని, తీసుకురావొద్దని నిర్ణయించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8గంటల పని,పెన్షన్ వర్తింపజేయాలని, సీనియర్ జీడీఎస్ ఉద్యోగులకు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని,గ్రూప్ ఇన్సూరెన్స్,గ్రాచ్యుటి 5లక్షలకు పెంచాలని,పెయిడ్ లీవ్ 180రోజుల వరకు నగదుగా మార్చుకునే సౌకర్యం కల్పించాలని,జి.డి.ఎస్ మరియు వారి కుటుంబసభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని, కమలేష్ చంద్ర కమిటి సిఫార్సు చేసిన బంచింగ అమలుచేయాలని,టార్గెట్స్ మేళాల రూపంలో జి.డి.ఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వేధింపులను ఆపివేయాలని తెలిపారు. సమ్మెలో జగన్నాథం, ఆనంద్, తాండ్ర రాజా, శశిధర్, బుజ్జమ్మ, నవీన్‌రెడ్డి, పృధ్వి, సాయి, మహేష్, వంశీ, పాల్గొన్నారు.

## మీ సేవా కేంద్రాల్లో అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు

### -మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :

మీ సేవా కేంద్రాల్లో సర్టిఫికేట్ల ఆన్‌లైన్ల విషయంలో అధిక ఫీజులు వసూళ్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో మీ సేవా కేంద్రాల నిర్వహకులతో సమావేశం నిర్వహించారు. అధిక ఫీజులు వసూళ్లు చేయరాదని నిబంధనలు పాటించాలని సూచించారు. ఫిర్యాదు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మీ సేవా కేంద్రాల నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాత్కాలిక అధ్యాపకుల దరఖాస్తులకు ఆహ్వానం

అశ్వాపురం,అక్టోబర్04,ప్రభాతవార్త.

మిట్టగూడెంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో ఖాళీగావున్న బాటనీ1,మ్యాథమెటిక్స్ 1సబ్జెక్టులలో బోధించుటకు ఆసక్తి కలిగిన తాత్కాలిక అధ్యాపకుల పోస్టులకు ఈ నెల 5నుండి 7వరకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్స్‌పాల్ స్వప్నకుమారి బుధవారం పత్రికా ప్రకటనలో తెలిపారు.పీజీలో 55శాతం ఉత్తీర్ణత కలిగి సెట్,నెట్,పీహెచ్‌డి వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, డెమో క్లాస్ ఈ నెల 9న ఉదయం 10గంటలకు రావాలని,దరఖాస్తులకు జతపరిచిన ధృవీకరణ పత్రాలు,ఫొటోలు తీసుకొని రావాలని మరింత సమాచారానికి 7901097698, 9550406691 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## రెడ్యానాయక్ పర్యటనను విజయవంతం చేయాలి



*మరిపెడ, అక్టోబర్04, ప్రభాతవార్త*

మండలంలోని తానంచెర్ల పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలకు విచ్చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటనను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం మాట్లాడుతూ ఉదయం 10గంటలకు ధరావత్ తండాలో సిసిరో డ్డు పనుల ప్రారంభం, గంగమ్మదేవి ఆలయం నుండి నేషనల్ హైవే రోడ్డు వరకు ఫార్మెషన్‌రోడ్డును, మూలమగ్రి తండాలో పర్మిషన్ రోడ్డు శంకుస్థాపన, 10.45కి తానంచర్ల గ్రామంలో క్రీడాప్రాంగాణాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దిగజార్ల శ్వేతాముఖేష్, వెంకన్న, వీరభద్రం, భద్రయ్య, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## సిఐటియులో చేరిన అంగన్వాడి టీచర్లు



*మహబూబాబాద్, అక్టోబర్04, ప్రభాతవార్త*

మండలంలోని కంబాలపల్లి సెక్టార్ అంగన్వాడీలు బిఆర్‌టియు నుండి సిఐటియులో బుధవారం సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ సమక్షంలో చేరారు. ఈ సందర్బంగా వారికి సిఐటియు కండువాలు కప్పి వారిని ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడిల నిరవదిక సమ్మెతో పోరాటాలు జరుగుతున్న సందర్భంలో మండలంలోని అంగన్వాడీల చేరిక మరింత ఉత్సాహనిస్తుందని, పోరాడే శక్తిని పెంచిందని అన్నారు. అంగన్వాడిల న్యాయపరమైన సమస్యల పరిష్కార సాధనకై ఛలో హైద్రాబాద్ సభకు వెళ్తున్న అంగన్వాడిలను అరెస్ట్ చేయడం హేయమైన చర్య అన్నారు. సిఐటియులో చేరిన వారిలో స్వరూప, భాగ్యమ్మ, సీతారావమ్మ, స్వరూప, రజిత, ప్రమీల, కళావతి, సుహాసిని, సునిత, రాజ్యలక్ష్మి, నీలిమ, పద్మ, వినోద, స్వరూప, శిరీష, లక్ష్మి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## సిటిజన్ యూత్‌పార్లమెంటుకు హథిరాంనాయక్

*గార్ల అక్టోబర్4 ప్రభాతవార్త:*



సిటిజన్ ఇండియా గ్రూపు ఆద్వర్యంలో నిర్వహిస్తున్న సిటిజన్ యూత్ పార్లమెంటుకు మండల పరిధి అంజనాపురం గ్రామానికి చెందిన గురుకుల పాఠశాలలో ఉపాద్యాయుడిగా పని చేస్తున్న వాంకుడోత్ హథిరాంనాయక్ ఎంపికైనారు. హథిరాంనాయక్ మాట్లాడుతు రాష్ట్రంలో తొలిసారిగా ఈనెల 8, 9, 10 తేదిలలో ఉస్మానియా యూనివర్శిటి వేధికగా సిటిజన్ ఇండియా గ్రూపు ఆద్వర్యంలో సిటిజన్ యూత్ పార్లమెంటుకు ఎంపికైనట్లు ఆయన పెర్కొన్నారు. ఈ సిటిజన్ యూత్‌పార్లమెంటులో దేశానికి సంబందించిన అభివృద్ధి అంశాలు మొదలు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, వైద్యం, సంక్షేమం వంటి అన్నిరంగాలపై సుదీర్ఘంగా చర్చించే కల్పిస్తారన్నారు. సిటిజన్‌యూత్ పార్లమెంటు సమావేశంలో మహిలాబిల్లు ఆమోదంచ కామన్ సివిల్‌కోడ్, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి అంశం, ఆయా రాష్ట్రాల వారిగా నిర్వహించనున్నఈవేధికల ద్వారా దేశవ్యాప్తంగా 543మందిని వచ్చే యేడాది ఫిబ్రవరిలో డిల్లీ వేధికగా నిర్వహంచనున్న నేషనల్ యూత్ పార్లమెంటులో పాల్గొనడానికి అవకాశం కల్పిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుండి 17మంది సభ్యులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. హథిరాం నాయక్‌యూత్‌పార్లమెంటుకు ఎంపిక కావడం పట్ల మండల ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## వైద్యశాలలో సమస్యలను పరిష్కరించాలి



*ఇల్లందు,అర్బన్,అక్టోబర్04 ప్రబాతవార్త:*

పట్టణంతో పాటు ఏజెన్సీ ప్రాంతా వాసులకు ప్రధాన వైద్యశాలగ ఉన్న ఇల్లందు వైద్యశాలలో అరకోర సదుపాయలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నరనిపీఓడబ్ల్యు అధ్వర్యంలో వైద్యధికారి దృష్టికి తీసుకోనివెళ్ళారు. ఈ మేరకు బుధవారం అ సంఘం నాయకులు చంద్ర అరుణ, సావిత్రిలు మాట్లాడుతూ, సదుపాలయు పెంచామాని ప్రభుత్వం గొప్పలు చెపుకుంటున్నప్పటికి సౌకర్యాలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయాన్నారు. 30 పడకల వైద్యశాలను100 పండకలుగా మర్చారని, ఇందకు సంబందించచిన రూ. 37 కోట్లు సైతం మంజూరీ చేసినట్లు ప్రభుత్వం చెంబుతుందని, అయితే ఇప్పటి వరకు ఎందుకు పనులు ప్రారంభించలేదన్నారు. ఏది ఎమైన చికిత్స నిమత్తం వచ్చే రోగులకు అన్ని సదుపాలను కలిపించటంతో పాటు నూతన భవన నిర్మాణపనులు ప్రారంబించాలని డిమాండ్ చేశారు. వారి వెంట ముత్తక్క, పార్వతి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## యువతకు క్రీడాసామగ్రి పంపిణి



*ఇల్లందు,అర్బన్,ఆక్టోబర్4, ప్రబాతవార్త:*

క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి వారికి అవసరమై క్రీడా సామాగ్రినిఅందించటం నిజంగ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉన్న దూరదృష్టితో యువత అభివృద్ధిపై ఉన్న మక్కువను తెలియజేస్తుందని మున్సిపల్ చైర్మన్‌దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం క్రీడా సామాగ్రీ పంపణి సందర్భంగ నిర్వహించిన కార్యమ్రంలో అయన పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పాటఉ జరిగిన తరువాత అన్ని రంగా అభివృద్దే లక్ష్యంగ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందకు సాగుతున్నరన్నారన్నారు. అందులో భాగంగానేక్రీడాకారులకు క్రీడా ప్రాంగణలు ఏర్పాటు చేసి వారి అవసరమైన క్రీడాసామాగ్రిని అందించటం అబినందనీయమన్నారు.ఎ. ఇలా అన్నిరంగాల, వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగ పాలన జరిపే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి ఉన్న రాష్ట్ర అభివృద్ధి పథంలోదూసకపోతుందన్నారు. ఈ కార్యాక్రమంల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో దూసుకుపోతున్న బిఆర్ఎస్



*మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త*

సిఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిపదంలో దూసుకపోతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, ఎంపి మాలోతు కవితలు అన్నారు. బుధవారం మండలంలోని సికింద్రబాద్ తండాలో నూతన బ్రాంచ్ పోస్టాఫిస్‌ను ప్రారంభించారు. అనంతరం రూ. 20లక్షలతో సికింద్రబాద్‌తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తండాలు, గ్రామాల అభివృద్దే ద్యేయంగా సిఎం కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. ఆ దిశగానే సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నార న్నారు. గత పాలకులు ఎవరు కూడా చేయలేని పనులను సిఎం కేసీఆర్ కేవలం తొమ్మిదేండ్లలోనే చేసి చూపించారన్నారు. రానున్న రోజుల్లో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ప్రథమస్థానంలో నిలుస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లూనావత్ ప్రియాంక, సర్పంచ్ కొడూరు రంగనాయకమ్మ, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.




## లబ్ధిదారులకు చీరల పంపిణి



*ఇల్లందు,అర్బన్,ఆక్టోబర్04,ప్రబాతవార్త:*

ప్రతి ఏటా బతుకమ్మ పండుగను పురస్కరించుకోని రాష్ట్ర ప్రభుత్వం పంపిణి చేసే చీరలను బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే హరిప్రియలబ్దిదారులకు పంపిణి చేశారు. ఈసందర్భంగ ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పాటు జరిగిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ అని మతాలకు సంబందించినపండుగనలకు ప్రత్యేక గుర్తింపు తీసుకోని



వచ్చారన్నారు. ముఖ్యంగ తెలంగాణ పెద్ద పండగ బతకమ్మకు ప్రపంచ వ్యాపితంగ గుర్తింపు తీసుకోని వచ్చారన్నారుబతుకమ్మ పండుగను అందరు సంతోషంగ జరుపుకోవాలనే ఉద్దేశ్యంతోనే ప్రతి పేదింటి అడపడుచుకు చీరలను అందిస్తున్నట్లు తెలిపారు. ఇదిఇలా ఉండగగ్రామీణ ప్రాంతంలో ఉన్న యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి వారికి అవసరమై క్రీడా సామాగ్రినిఅందించటం నిజంగ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉన్న దూరదృష్టి, గ్రామీణ ప్రాంత యువత అభివృద్ధిపై ఉన్న మక్కువను తెలియజేస్తుందన్నారు. ఇలా అన్నిరంగాల, వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగ పాలన జరిపే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి ఉన్న రాష్ట్ర అభివృద్ధి పథంలోదూసకపోతుందన్నారు. ఈ కార్యాక్రమంల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయి: జీఎం



*ఇల్లందు,అర్బన్ ఆక్టోబర్04, ప్రబాతవార్త:*

క్రీడలు శారీరక, మానసికోల్లాసానికి దోహదం చేయటంతో పాటు వ్యక్తుల మధ్య స్నేహ సంబందాలను పేంపోదిస్తాయని ఇల్లందు ఏరియా సింగరేణి జీఎం జాన్ ఆనంద్ అన్నారు. బుధవారం జేకే సీఆర్ క్లబ్ నందు నిర్వహించిన కంపెని స్థాయి క్రీడాపోటీలను అయన ప్రారంబించారు. ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ, పని ఒత్తిడితో నిత్యం సతమతం అవుతున్న కార్మికులకు సంస్థ అధ్వర్యంలో క్రీడలను నిర్వహించే అనవాయితిసింగరేణిలోనే ఉందన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనేందకు అరు రిజీయన్స్ నుంచి వచ్చిన క్రీడాకారలు వరి ప్రతిభను కబర్చి వారి ప్రాంతాలకు పేరుతేవటంతో పాటు అత్యుతమ ప్రతిభనబర్చి కోల్ ఇండియా లో జరిగే క్రీడల్లో సైతం ప్రతిభను కనబర్చి సింగరేణికి పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అదికారులు, కార్మిక సంఘ నాయకులు, క్రిడాకారాలు పాల్గొన్నారు.




# ఆర్థిక సంక్షోభంలో ఆయిల్‌ఫెడ్: రైతు సంఘ కన్వీనర్ పుల్లయ్య

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: ప్రస్తుతం ఆయిల్‌ఫెడ్ తీవ్ర అప్పుల ఊబిలో కూరుకుపోయి తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉందని తెలంగాణ పామాయిల్ రైతు సంఘ కన్వీనర్ కె పుల్లయ్య పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్‌లో ఆయిల్‌పామ్‌కు మద్దతు ధర లేక పోవడంతో ధర పడిపోయిందన్నారు. గత ఏడాది పోలిస్తే టన్ను గెలల ధర సగానికి సగం తగ్గుముఖం పట్టిందన్నారు. గత కొన్నేళ్ళుగా ఆయిల్‌ఫెడ్ సంపదను, నిధులను సాగు విస్తీర్ణం సాకుతో రైతు ప్రదర్శనలు, అవగాహన సభలు, టూర్‌లు,



నూతన భవనాలు, పరిశ్రమలకు శంకుస్థాపనలు, నూతన నర్సరీలు ఇలా ఇతర ఖర్చులకు వినియోగిస్తున్నారన్నారు. దీంతో ఆయిల్‌ఫెడ్ తీవ్ర అప్పుల ఊబిలో కూరుకుపోయినట్లు తెలుస్తోందన్నారు. ఇదే ప్రాంతంలో నిర్మిస్తామని చెప్పిన రిఫైనరీ, ప్రోసెసింగ్ యూనిట్‌లను వేరే జిల్లాల్లో ఏర్పాటు చేస్తున్నారన్నారు. అన్ని వనరులు అనువుగా ఉన్న ఇక్కడే ఆయిల్ హబ్‌ను ఏర్పాటు చేస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సమస్యల పరిష్కారానికి ఆయిల్‌ఫెడ్ వర్గాలు చేపట్టకపోతే పామాయిల్ రైతులు ఆందోళన బాట పట్టాల్సి వస్తుందన్నారు. ఈ సమస్యలు సాధనకై రాజకీయలకు అతీతంగా రైతులు ఐక్య పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు.

## ఓటర్ల జాబితా రెడీ



అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 04, ప్రభాతవార్త: రానున్న ఎన్నికల నేపథ్యంలో సెప్టెంబరు 19 వ తారీఖు వరకు స్వీకరించిన నూతన ఓటర్లు, సవరణలఓటర్ల తుది జాబితాను బుధవారం పోలింగ్ కేంద్రాలను సందర్శించి తహశీల్దార్ జగదీశ్వర ప్రసాద్ ప్రదర్శించారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లు జాబితాలో తమ పేర్లుసరి చూసుకోవచ్చన్నారు. ఈయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధు, ఏఎస్ఓ దుర్గారావు ఉన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్



అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 04, ప్రభాతవార్త: అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని స్థానిక శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో తహశీల్దార్ జగదీశ్వర ప్రసాద్,ఎంపిడిఓ అన్నపూర్ణ ల ఆధ్వర్యంలో తెలంగాణా ప్రభుత్వం పంపిణీ చేసిన ఆట వస్తువులు క్రీడాకారులకు అందజేసి, బతుకమ్మ చీరల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి ఉచితంగా ఆట వస్తువులు అందిస్తుందన్నారు. యువత క్రీడల్లో రాణించిమండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. వర్గాలకు అతీతంగా తెలంగాణా ప్రభుత్వం పర్వదినాలలో బట్టలు పంపిణీ చేస్తూ తెలంగాణా సంస్కృతిని ప్రోత్సహిస్తుందన్నారు. రానున్న ఎన్నికలలో మూడోసారిముఖ్యమంత్రిగా కేసిఆర్‌ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి లాలమ్మ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులుబోయినపల్లి సుధాకరరావు, వైస్ ఎంపిపి రామారావు, యువజన క్రీడల శాఖ జిల్లా అధికారి సీతారాం నాయక్, డిఎస్పీడిఓ - మండల ప్రత్యేకాధికారి అనసూర్య, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

కేసముద్రం, అక్టోబర్ 4, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని నేషనల్ హ్యూమన్‌రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేసారు. రాష్ట్రంలోని ప్రింట్, ఎల క్ట్రానిక్ మీడియా జర్నలిస్టు లందరికీ ఎలాంటి షరతులు లేకుండా డబుల్ బెడ్‌రూం ఇళ్ల కట్టించి ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వారికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల ఈ ప్రాతిపదికన మంజూరు చేసారో అభిర్గతం చేయాలన్నారు. గతంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాలయాపన తగదన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కొరకు ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని విష్ణువర్ధన్ డిమాండ్ చేసారు.

## నామా ముత్తయ్య ట్రస్ట్ ద్వారా దుప్పట్లు పంపిణీ



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త: నామా ముత్తయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో కొండరెడ్ల కుటుంబాలకు బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సూచనల మేరకు టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ బిర్రం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొండరెడ్ల కుటుంబాలకు ట్రస్ట్ ద్వారా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జుజ్జూరి వెంకన్న, రాంబాబు, చెన్నారావు, లక్ష్మణరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఓటర్ల తుది జాబితాను ప్రకటించిన కలెక్టర్

### నియోజకవర్గ ఓటర్లు 1,53,757

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 4ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ఓటర్ల తుది జాబితాను ప్రకటించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ప్రకటించిన ఓటరు జాబితా సవరణ 2 ప్రణాళిక పూర్తి కాగా పోలింగ్ కేంద్రాల గుర్తింపు, నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో పాటు ఓటరు జాబితా సవరించి ప్రకటించారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో 1095 పోలింగ్ కేంద్రాల్లో 945094 మంది ఓటర్లు ఉన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో మొత్తం 153757 ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 75080, స్త్రీలు 78671 మంది, ఇతరులు ఆరుగురు ఉన్నారు. అన్నపురెడ్డిపల్లిలో 16320 మంది ఓటర్లు, అశ్వారావుపేట మండలంలో 45140 మంది, చంద్రుగొండలో 22785 మంది, దమ్మపేటలో 42895 మంది, ములకలపల్లిలో 26617 మంది ఓటర్లు ఉన్నారు.

## ఊహలకే అందని ఐఆర్

దమ్మపేట ఏజెన్సీ, అక్టోబర్ 04, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ఊహకందని ఐఆర్ ఐదు శాతం ప్రకటించి ఉద్యోగస్తులను, పెన్షనర్లను విస్మయానికి గురి చేశారు. కనీసం 18 శాతం నుండి 15 వరకు ఐఆర్ ఇస్తారనుకుంటే 5 శాతంతో సరిపెట్టడం సరికాదని విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. ఐఆర్ విషయంలో అసంతృప్తితో ఉన్న ఉద్యోగులను, విశ్రాంత ఉద్యోగులను సంతృప్తి పరిచే విధంగాకేసీఆర్‌పునరాలోచించాలని కోరారు. ముఖ్యమంత్రి పీఆర్సి కమిటీ వేయడం హర్షనీయమని అధ్యక్షులు విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షుడు రావెల్లి అజయ్ కుమార్, కార్యదర్శి చక్రపు సూర్యనారాయణ, మిగిలిన కమిటీ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోశాదికారి ఊకె రామచంద్రయ్య, అసోసియేట్ అధ్యక్షులు కొలసాని నర్సింహారావు, ఉపాధ్యక్షులు సిఖా సాంబయ్య, కొంద పద్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ చెలికాని ప్రసాద్, దోనెపల్లి లక్ష్మమ్మ, ప్రచార కార్యదర్శి కాక వీరభద్రం, షేక్. అయిదర్ పాల్గొన్నారు.

## గాజులగట్టు వాసికి డాక్టరేట్

గూడూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త: మండలంలోని గాజులగట్టు శివారు సోమ్లాతండాకు చెందిన ధర్మసోతు వీరన్నకు ఉస్మానియా విశ్వవిద్యాలయం పిహెచ్‌డి పట్టా ప్రధానం చేసింది. ఉద్యోగ రీత్యా ప్రస్తుతం భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తున్నారు. రసాయనశాస్త్ర విభాగంలో 'నోవెల్ సబ్‌స్టిట్యూటెడ్ ట్రియోజోల్ హెటరోసైక్లిక్ సమ్మేళనాల సింథసిస్, క్యారక్టరైజేషన్, యాంటి క్యాన్సర్, యాంటీ మైక్రోబయోయల్ యాక్టివిటీస్ అండ్ మాలిక్యులర్ డాకింగ్ స్టడీస్ యొక్క పరిశోధన' అనే అంశంపై వీరన్న తన సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించాడు.

## ఉపాధ్యాయుల నిరసన ప్రదర్శన



అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 04 ప్రభాతవార్త: మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రమోషన్‌లు లేని ట్రాన్స్ ఫర్స్ రద్దు చేయాలని ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొని సక్రమంగా జరిగేలా చూడాలని, ఇవ్వవలసిన డిఎలు ప్రకటించాలని, ఐటిడిఎ ఉపాధ్యాయుల ప్రమోషన్‌లు, ట్రాన్స్ ఫర్స్‌ల షెడ్యూల్ ప్రకటించాలని, బకాయి పడ్డ పిఆర్‌సి ని వెంటనే చెల్లించాలని, మధ్యంతర భృతిని పెంచాలని, సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం కృష్ణారావు, ఉండాడి నాగేశ్వరావు, ఎస్ నాగేశ్వరావు, బిఎస్‌వి సత్యనారాణ, వెంకటయ్య, లక్ష్మీనర్సు, చిట్టిబాబు పాల్గొన్నారు.

## ఇవిఎం యంత్రాలపై అవగాహన



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త: త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని నారంవారిగూడెం గ్రామంలో ఇవిఎం యంత్రాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్ ఇవిఎం యంత్రాల ద్వారా ఓటు వేసే విధానం, ఇతర అంశాలపై డెమో చూపించారు. అదే విధంగా ఇవిఎంల సాంకేతికతకు సంబంధించిన అనుమానాలపై ఓటర్లకు నివృత్తి చేశారు.

## ఆశాలకు, మధ్యాహ్నభోజన కార్మికుల సమ్మెకు మద్దతు



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త: పలు డిమాండ్‌ల సాధనకై మండలంలోని ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న సమ్మెకు సిపిఐఎంఎల్ ప్రజాపంథా పార్టీ తమ మద్దతు తెలిపింది. బుధవారం వారి సమ్మె శిబిరాలను సందర్శించిన అనంతరం పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో ఆశా కార్యకర్తల కృషి ఎనలేని దని అన్నారు. వారి న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే మధ్యాహ్నభోజన కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించి వారికి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజు, కుంజ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోనే గ్రామీణ పురోభివృద్ధి

## క్రీడా సామాగ్రి, బతుకమ్మ చీరలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాములునాయక్

కొణిజర్ల,అక్టోబర్04,ప్రభాతవార్త:

కొణిజర్ల మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణాలకు క్రీడా సామాగ్రి, బతుకమ్మ చీరలు పంపిణీ చేసేందుకు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు బుధవారం స్థానిక ఎంపిడివో అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక వైరా శాసనసభ్యులు



రాములునాయక్ హాజరై మండలంలో ఉన్న అన్ని గ్రామపంచాయతీలకు క్రీడా సామాగ్రి, బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం



భవిష్యత్తు లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని నేడు గ్రామాల్లో పురోభివృద్ధి చూస్తున్నామని తెలిపి ప్రపంచవ్యాప్తంగా చూస్తే భారతదేశంలోనే యువ జనాభా అధికంగా ఉందని, గ్రామీణ యువత క్రీడా ప్రాంగణాలకు అందించిన వివిధ రకాల క్రీడా సామాగ్రిని ఉపయోగించుకొని మానసిక శారీరక ఆరోగ్య ధృడత్వాన్ని సాధించుకోవాలని కోరి ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చాలని తెలిపి అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగకు మహిళలకు బతుకమ్మ చీరలు అందించడం జరుగుతుందని, ప్రతిఒక్కరూ ఎటువంటి వర్గ విబేదాలు లేకుండా సక్రమంగా పంపిణీ చేసుకొని బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరారు. కొణిజర్ల మండలంలో 27 గ్రామపంచాయతీలకు గాను 26 గ్రామపంచాయతీలకు అందించగా ఒక్క మల్లుపల్లి గ్రామపంచచాయతీలో క్రీడా ప్రాంగణం లేనందున పంఇపణీ చేయలేదని తెలిపారు. బతుకమ్మ చీరలు సుమారు 15వేలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో



కొణిజర్ల ఎంపిడివో కె.మహాలక్ష్మి, తహశీలానదర్ ఎర్రయ్య, ఎస్సై శంకర్‌రావు, జెడ్పిటిసి పోట్ల కవిత, సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, సుడా డైరెక్టర్ బండారు కృష్ణ, వివిధ పంచాయతీ ల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సంబంధిత అధికారులు, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిటి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



వైరా,అక్టోబర్04,ప్రభాతవార్త:

వైరా రిజర్వాయర్ ప్రధాన రహదారి బిటి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని అనానదరు. ఎన్నో దశాబ్దాల కాలంగా అభివృద్ధి లేని రిజర్వాయర్ ప్రధాన రహదారికి సుడా ద్వారా కోటి రూపాయలు నిధులు మంజూరయ్యాయని అన్నారు. మంజూరైన నిధులతో బిటి రహదారి, సెంట్రల్ లైటింగ్, నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. వైరా మున్సిపాలిటీ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ జైపాల్, వైస్ చైర్మన్ సీతారాములు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పసుపులేటి ప్రమాణస్వీకారం

వైరా,అక్టోబర్04,ప్రభాతవార్త:



వైరా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పసుపులేటి మోహన్‌రావు వైరా వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే రాములునాయక్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్, రైతు సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు హాజరయ్యారు. మార్కెట్ అధికారులు మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహన్‌రావు, వైస్ చైర్మన్ భద్రరాజుతో పాటు పాలకవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

కేసముద్రం రూరల్, అక్టోబర్04, ప్రభాతవార్త

మండలంలోని కోరుకొండపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల రాంబాయి తల్లి బుధవారం మృతిచెందగా ఎంపిపి ఓలం చంద్రమోహన్, మండలపార్టీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్‌లు ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట సర్పంచ్ జ్యోతిశ్రీనివాస్, అనుమాండ్ల ఉప్పల్‌రెడ్డి, పనికరి కొమురయ్య, అనిల్, సందీప్, రాజు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి...

కారేపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త :



వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ గెలుపుకు మనమంతా కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ దుబ్బతండా గ్రామ శాఖ అధ్యక్షుడు, ఆ గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆంగోత్ మత్రు నాయక్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు బుధవారం పిలుపునిచ్చారు. కారేపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ పాలనలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఆ సంక్షేమ పథకాల గురించి గడపగడపకు తిరిగి ప్రజలందరికి తెలియజేయవల్సిన బాధ్యత ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. సీఎం కేసీఆర్ అధిష్టానం నిర్ణయించిన బీఆర్ఎస్ అభ్యర్థికి మనమందరం సహకరించాలని, ఇప్పటి నుండే ప్రచారం చేసి అభ్యర్థి మదన్‌లాల్‌కు ఓటు వేస్తే సీఎం కేసీఆర్‌కు వేసినట్లేనని, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని, మూడోసారి ముచ్చటగా కేసీఆర్‌ను సీఎంగా చూడాలని ఆకాంక్షించారు.

## నిర్మాణపు పనులు వేగంగా కొనసాగుతున్న కార్యాలయ భవనాలు



కారేపల్లి,అక్టోబర్ 4, ప్రభాతవార్త :

సింగరేణి మండలంలోని నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయితీల భవన నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మండల పరిధిలోని పాత కమలాపురం గ్రామ పంచాయితీలో రూ. 20లోలు వ్యయంతో నిర్మాణం జరుపుకుంటున్న భవనానికి బుధవారం స్లాబ్ వేశారు. గ్రామ సర్పంచ్ గుగులోతు పద్మనాయక్, పంచాయితీ కార్యదర్శి రోజా పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ప్రభుత్వం గ్రామ పంచాయితీలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే క్రమంలో నిధులు మంజూరు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పంచాయితీలో వైకుంఠదామం డంపింగ్ యార్డు సీసీ రహదారి పనులు పూర్తి అయినట్లు తెలిపారు. మండలంలోని గ్రామ పంచాయితీలలో నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి.




## మహిళల అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తున్న కెసిఆర్



వైరా,అక్టోబర్04,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డు బిసి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్ మరికంఇ దేడికుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దేడికుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలనలో మహిళలకు పెద్ద పీఠ వేస్తున్నారని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు అందుతున్నాయని, కళ్యాణలక్ష్మి, కెసిఆర్ కిట్టు, ప్రసవించిన తర్వాత ఇచ్చేటటువంటి ఆర్థిక సహాయం గాని అనేక ఇతర కార్యక్రమాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున జరుగుతున్నాయని, ఈ పథకాలన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడీ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి ఆలయం నవరాత్రుల గోడ కరపత్రాలు ఆవిష్కరణ



వైరా,అక్టోబర్04,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలో 2వ వార్డులో ఉన్న మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం ప్రాంగణంలో బుధవారం నవరాత్రులకు సంబంధించిన కరపత్రాలను మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ బత్తుల గీతతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాలు 9 రోజులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాలక్షినమ ఆలయ చైర్మన్ ఓర్సు శ్రీను, కమిటీ సభ్యులు బండారు తిరుపతిరావు, వెంకట్రావు, తిరుపతి శ్రీను, పల్లప్ప కొండల్, ఓర్సు రాజు, ఓర్సు శ్రీను, దేవుళ్ళ శ్రీరాములు, దేవుళ్ళ కృష్ణ, దేవుళ్ళ శ్రీను, వల్లపు రాము, బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రెండో వార్డులో లేబర్ కార్డు శిబిరం



వైరా,అక్టోబర్04,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలో 2వ వార్డు బుధవారం ఆ వార్డు కౌన్సిలర్ బత్తుల గీత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లేబర్ కార్డు రీవెరిఫికేషన్ కార్యక్రమంలో పాల్గొన్న వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ లేబర్ కార్డు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రజలందరూ లేబర్ కార్డు ఉన్న ప్రతిఒక్కరూ సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లేబర్‌కార్డు సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి కాంగ్రెస్ నేత కొండూరు పాదయాత్ర షురూ

## నియోజకవర్గ ముఖ్య నాయకులతో ప్రణాళికలు

**సత్తుపల్లి, అక్టోబర్ 04, ప్రభాతవార్త:**

నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో త్వరలో జరగనున్న ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా నియోజకవర్గంలోని ప్రజలందరి సహాయ, సహకారాలతో గురువారం నుండి పాదయాత్ర ద్వారా మీ దీవెనలు, ఆశీర్వచనాలు అందుకోవడానికి ఖమ్మం మాజి ఎంపి, రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు, నియోజకవర్గ కాంగ్రెస్ నేత కొండూరు సుధాకర్ పాద యాత్ర ప్రారంభిస్తున్నారు. ఈ మేరకు నియోజకవర్గంలోని పెనుబల్లి మండలం, మందాలపాడు గ్రామంలో మాజీ సర్పంచ్ జీవన్ కుమార్ స్వగృహం వద్ద నియోజకవర్గంలోని 5 మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో పది రోజుల పాటు జరిగే పాదయాత్రకు సంబంధించిన రూట్ ప్రణాళికలను డిసిసిబి మాజీ అధ్యక్షులు మువ్వా విజయ్ బాబు, పాదయాత్ర నిర్వాహకులు కొండూరు సుధాకర్‌ల ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో

నియోజకవర్గంలో పది రోజుల పాటు నిర్వ్బహిస్తున్న పాదయాత్రకు సంబంధించిన గ్రామాల రూట్ మాప్‌ను పత్రికలకు బుధవారం



విడుదల చేశారు. నియోజకవర్గ సరిహద్దు అయిన తల్లాడ మండలం, పినపాక గ్రామం నుండి ఉదయం 9 గంటలకు పాదద యాత్ర ప్రారంభవుతుంది, పది రోజుల పాటు జరిగే పాదయాత్రలో ఈ దిగువ తెలిపిన గ్రామాలు మిట్టపల్లి, కల్లూరు, నారాయణపురం, కొర్లగూడెం, ముత్తగూడెం, కుప్పెనగుంట్ల, విఎం బంజర్, లంకపల్లి, పల్లెవాడ, వేంసూరు, మర్లపాడు, తుంబూరు, పాకలగూడెం, గంగారం గ్రామాల మీదుగా సత్తుపల్లి వరకు పాదయాత్ర కొనసాగించడానికి రూట్ మ్యాప్ సిద్దం చేశారు. ఈ పాద యాత్రకు పాత, కొత్త, కాంగ్రెస్ నాయుకలంతా ఐక్యంగా, కలిసి కట్టుగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, రాష్ట్ర ఎన్నికల ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోటూరి మానవతారాయ్ వర్గాలకు చెందినటువంటి వారంతా కలిసి ఈ పాదయాత్ర విజయవంతమయ్యేలా



సహకరించాలని పాదయాత్ర నిర్వాహకులు, మాజి డిసిసిబి అధ్యక్షులు మువ్వా విజయ్‌బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యర్తలను, అభిమానులను కోరారు . 10 రోజుల పాటు జరిగే ఈ పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు, ఏఐసిసి నేత సోనియాగాంధీ, రాహుల్ గాంధీలు ప్రకటించిన 6 గ్యారెంటీ పధకాల మ్యాన్‌ఫెస్టోను ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర కొనసాగుతుందని ఈ సందర్భంగా సమావేశంలో వారు పేర్కొన్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ ప్రముఖులు తల్లాడ నుండి గోపిశెట్టి వెంకటేశ్వరరావు, లచ్చిరెడ్డి, కల్లూరు నుండి యాసా వెంకటేశ్వరరావు, కిరణ్, పెనుబల్లి నుండి శ్రీనివాసరెడ్డి, మాధవరెడ్డి, మాజీ సర్స ంచ్ జీవన్ కుమార్, సత్తుపల్లి నుండి గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, మలిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, వేంసూరు నుండి బండి శ్రీనివాసరెడ్డి, బాషా తదిరులు పాల్గొన్నారు.

# క్రీడాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత

## కౌన్సిలర్‌లకు స్పోర్ట్స్ కిట్‌లు పంపిణీ

**సత్తుపల్లి, అక్టోబర్ 04, ప్రభాతవార్త:**

ప్రభుత్వం రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తుందని, దీనిలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో పట్టణంలోని కౌన్సి లర్లకు బుధవారం జేవీఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా కిట్లను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత



ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రతి పాఠశాలలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిందని, ప్రాంగణాలకు కావాల్సి న వాలిబాల్ కిట్‌లు, 12 రకాల క్రీడా సమాగ్రిని మంజూరు చేసిందని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. క్రీడా ప్రాంగణాన్ని ఆయా ప్రాంతాల్లోని యువతీ, యువకులు, క్రీడా కారులు సధ్వినియోగం చేసుకొని క్రీడలలో రాణించి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, కమిషనర్ కె. సుజాత, బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, మండల యూత్ అద్యక్షులు వల్లభనేని వవణ్, కౌన్సి లర్లు మట్టా ప్రసాద్; అద్దంకి అనీల్, షేక్. చాంద్ పాషా, నరుకుళ్ల శ్రీనివాసరావు, కంటె అప్పారావు, రఘు, రఫి, అబ్దుల్లా, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన సండ్రకు నీరాజనాలు



**- బతుకమ్మ చీరల పంపిణీ-**
**దళితవాడల్లో వెల్లివిరిసన ఆనందం..**

**పెనుబల్లి, అక్టోబర్ 04, ప్రభాతవార్త**

శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మండల పర్యటనలో ప్రజల జయజయధ్వానాల మధ్య, పూల వర్షాల మధ్య ఎంతో ఉత్సాహంగా జరిగింది. ప్రభుత్వం నుండి మంజూరై పూర్తి చేసుకున్న కోట్లాది రూపాయల అభివృద్ధి పనుల ప్రారంభోత్స వాల, కోట్లాది రూపాయల పనుల శంకుస్థాపనలు, భూమి పూజలు బుధవారం జరిగాయి. మండల పరిధిలోని వియం. బంజర్, రామచంద్రరావు బంజర్, బయ్యన్నగూడెం, తుమ్మలపల్లి, పాత కుప్పెనకుంట్ల, కుప్పెన కుంట్ల, మర్లకుంట, పాత కారాయిగూడెం, కోంద్రుపాడు, సూరయ్య బంజర్, అడవిమల్లేల గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనల శిలాఫలకాలను ఆవిష్కరించి భూమి పూజలు నిర్వహించారు. మండల పరిధి లోని ఐదు వందల మంది గృహలక్ష్మి లబ్దిదా రులకు వియం. బంజర్‌లోని సప్తపది ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఇండ్ల మంజూరు



పత్రాలను పంపిణీ చేశారు. మండల పరిధిలో మంజూరైన లైబ్రరీ కమ్ రీడింగ్ రూమ్ భవనా లకు శంకుస్థాపనలు చేశారు. సీసీ రోడ్లు, అంత ర్గత రహదారులను ప్రారంభించారు. ఇటీవల నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయితీలకు మంజూరైన గ్రామపంచాయతీ భవన ప్రారంభ ోత్స వాలన అడవిమల్లేల గ్రామంలో సండ్ర ప్రారంభోత్స వం చేశారు. ఎమ్మెల్యే సండ్ర నూతన గ్రామపంచాయితీ కార్యాలయం నందు కేటాయించిన సీట్లో సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్‌ను కూర్చోబెట్టి ఆశీర్వదించారు. మండల పరిధిలోని లంకాసాగర్ నుండి కోంద్రుపాడు మీదుగా రామన్నపాలెం రోడ్డుకు కలిసే రెండు కోట్ల విలువైన బిటి రోడ్డు రెన్యువల్ పనులకు సండ్ర శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో సండ్రను ఎంపిపి లక్కినేని అలేఖ్య వినీల్, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, ఎంపిడిఓ శ్రీనివాసరావు, సత్తుపల్లి రూరల్ సీఐ హనూక్, పంచాయితీ రాజ్ డీఈ నళినీ మోహన్, జెఈలు సాయి, రమేష్, ప్రకాష్, మండల నాయకులు చీకటి రామారావు, చెక్కిలాల లక్ష్మణరావు, కొప్పుల గోవిందరావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, బెల్లంకొండ చలపతిరావు, కర్నాటి భద్రారెడ్డి, భూక్య ప్రసాద్, కోమటి ప్రసాద్, జోనెబోయిన నాగేశ్వరరావు, సత్యనారాయణ, బండారుపల్లి నాగేశ్వరరావు, భద్రారెడ్డి, ఆవిటి మారేశ్వరరావు, చింతనిప్పు సత్యనారాయణ, సర్పంచ్ తడికమళ్ళ సీత, ఎంపిటిసి బెల్లంకొండ హైమావతి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్, ఉప సర్పంచ్ గుంట్రు రమేష్, తేళ్ళ ఆనందరావు, జొన్నలగడ్డ రామకృష్ణ, తాళ్ళూరి శేఖర్‌రావు, జొన్నలగడ్డ నాగేశ్వరరావు, మూడు పద్మ, జొన్నలగడ్డ నర్స మ్మ, షేక్ పర్వీన్, ధర్మసోత్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.




## వాసుబాబు దశ దిన కర్మకలకు హాజరైన బీఆర్ఎస్ నేతలు



**సత్తుపల్లి, అక్టోబర్ 04, ప్రభాతవార్త:**

సత్తుపల్లి మండలం, బుగ్గపాడు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ బొడ్డు శ్రీనివాసరావు (వాసుబాబు) ఇటీవల మృతి చెందగా, ఆయన దశ దిన కర్మలు బుధవారం ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యమ్రానిక జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, కాకర్లపల్లి సొసైటీ అధ్యక్షులు తుమ్మూరు శ్రీరామ్ ప్రసాద్, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, మాజీ ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకులు మట్టా ప్రసాద్, మోరంపూడి ప్రభాకర్, రమేష్‌రెడ్డి, రామిశెట్టి కృష్ణ, పెద్ది రాజులు హాజరై వాసు బాబు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సోదరుడు , బీఆర్ఎస్ నాయకులు బొడ్డు శివబాబుని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఎస్ ఎస్‌పాలెంలో బతుకమ్మ చీరలు పంపిణీ



**సత్తుపల్లి, అక్టోబర్ 04, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని సధాశివుని పాలంలో సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ తుమ్మూరు సరస్వతి దామోదర్ రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం దసరా నవరాత్రుల సందర్భంగా గ్రామ పంచాయతీలోని మహిళలకు బతకమ్మ చీరలు పంపిణీ చేశారు. తెలంగాణ ఏర్పాటు అయిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ దసరా నవరాత్రుల సందర్భంగా ప్రతి ఏడాది అన్ని వర్గాలకు చెందిన మహిళలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నారని అందులో భాగంగానే ఈ ఏడాది కూడా బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగిందని సరస్వతి దామోదర్ రెడ్డి, వెంకటేశ్వరరావులు అన్నారు. ఈ దసరా నవరాత్రుల సందర్భంగా ప్రభుత్వం కుల మతాలకు అతీయుతంగా ఈ చీరలు కట్టుకొని బతుకమ్మల ఆడుతూ ప్రతి రోజు ఆయా గ్రామాలలో పండుగ వాతారణంలో వేడుకలు జరుపుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ దీపికలు పద్మ, సరోజిని, రఫి, డీలర్లు జక్కంపూడి నాగలక్ష్మి, పంచాయతీ సెక్రటరీ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# కేసిఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలి: కందాళ

**నేలకొండపల్లి, అక్టోబర్ 4 (ప్రభాతవార్త):** ప్రజా సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పధకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. బుధవారం రాయగూడెం గ్రామం వద్ద దాదాపు రూ.2కోట్ల 22లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న రాయగూడెం టూ మంగాపురం తండా బిటి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేసారు. అలాగే, రాజారామ్‌పేట గ్రామం వద్ద రూ.85లక్షల వ్యయంతో



నూతనంగా నిర్మించనున్న రాజారామ్‌పేట టూ బుద్దారం బిటి రోడ్డు పనులకు ఆయన శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, మండల రైతుబంధు కన్వీనర్ శాఖమూరి సతీష్, మంగాపురంతండా, రాయగూడెం, రాజా రామ్‌పేట, బుద్దారం గ్రామాల సర్పంచ్‌లు భూక్య సుధాకర్, తీగ ఉపేంద్రమ్మ, కొండా ధనలక్ష్మీ, సామినేని శిరీష, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కోటి శ్రీనివాసరావు, గారపాటి నర్సింహారావు, సామినేని వాసు, కొండా కనకప్రసాదు, నల్లాని మల్లికార్జునరావు, కుందా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తరామదాసు మందిరాన్ని సందర్శించడం సంతోషకరం

**నేలకొండపల్లి, అక్టోబర్ 4 (ప్రభాతవార్త):** చారిత్రాత్మక, ఆధ్యాత్మిక ప్రాంతమైన నేలకొండపల్లి గ్రామ సమీపంలోని బౌద్దస్థూపం ను, భక్తరామదాసు ధ్యాన మందిరంను సందర్శించడం ఎంతో సంతోషకరమని కరీంనగర్ బిజేపి మాజీ శాసనసభ్యుడు గుజ్జుల రామ కృష్ణారెడ్డి వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి సమీపంలోని బౌద్దస్థూపంను ఆయన సందర్శించారు. బౌద్దస్థూపంకు సంభందించిన చరిత్ర వివరాలను ఆయన అడిగి తెలుసు కున్నారు. అలాగే, నేలకొండపల్లి గ్రామంలోని భక్తరామదాసు ధ్యాన మందిరంను ఆయన



సందర్శించి ప్రత్యేక పూజలు చేసారు. భక్తరామదాసు ధ్యాన మందిరం విశిష్టతను ఆయన అడిగి తెలుసుకున్నారు. ధ్యాన మందిరం ప్రాంగణంను ఆయన కలియతిరిగారు. ధ్యాన మందిరం ప్రాంగణంలోని భక్తరామదాసు కాంస్య విగ్రహంను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో బిజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, ప్రధాన కార్యదర్శులు పాగర్తి సుధాకర్, సూరేపల్లి జ్ఞానరత్నం, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్, మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, మండల బిజేపి నాయకులు కోటి హనుమంతరావు, కాశంగి వెంకటేశ్వర్లు, భక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకుడు సౌమిత్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

**నేలకొండపల్లి, అక్టోబర్ 4 (ప్రభాతవార్త):** దళితుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ తీవ్రంగా ధ్వజమెత్తారు. బుధవారం నేలకొండపల్లి నందు కెవిపిఎస్ ఆధ్వర్యంలో దళితులు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పిఎస్సార్ సెంటర్‌లోని విద్యుత్ ఏఇ కార్యాలయం ముందు, మండల పరిషత్ కార్యాలయం ముందు వారు ధర్నా ఆందోళనలు నిర్వహించారు. దళితులు అందరికి 101



యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందచేయాలని, దళితబంధు యూనిట్లు మంజూర్ చేయాలని వారు నినాదాలు చేస్తూ డిమాండ్ చేసారు. విద్యుత్ సబ్‌ఇంజనీర్ ఉషకు, ఎంపిడివో కే.జమలారెడ్డికి వారు వినతిపత్రాలను అందచేసారు. అనంతరం మండల కెవిపిఎస్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కేవి రామిరెడ్డి, కేవిపిఎస్ రాష్ట్ర నాయకులు పాపెట్ల సత్యనారాయణ, బొట్ల సాగర్, జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల కార్యదర్శి పొట్టపింజర స్టాలిన్, అధ్యక్షుడు కూరపాటి ప్రసాదు, నాయకులు బండి రామమూర్తి, పెద్దపాక భాస్కరరావు, పెద్దపాక వెంకటేశ్వర రావు, తోళ్ళ రవికుమార్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ, సీఐటీయు నాయకుల అరెస్ట్



**కామేపల్లి, అక్టోబర్ 4 (ప్రభాతవార్త):** మండలంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, సీపీఎం, సీఐటీయు నాయకులను ఎస్సై పి.ప్రవీణ్ కుమార్ సారధ్యంలో పోలీసులు బుధవారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. న్యాయపరమైన సమస్యల సత్వర పరిష్కారం కోరుతూ అంగన్వాడీలు ఛలో హైదరాబాద్ కార్యక్రమంకు పిలుపు నివ్వడం తో వారిని అరెస్టు చేసి స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై వారిని పోలీసులు విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ.... అక్రమ అరెస్టులతో ప్రభుత్వం ఉద్యమాన్ని ఆపలేదని అన్నారు. అంగన్‌వాడీల సమస్యల సత్వరమే పరిష్కరించి చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల నాయకులు ఏర్పుల శాంతయ్య, అంగన్వాడీ ఉద్యోగులు ప్రమీల, నిర్మల, వసంత, జ్ఞానమ్మ, చిలకమ్మ, చంద్రకళ, కౌసల్య, కమలమ్మ పాల్గొన్నారు.

## ధర్నాను జయప్రదం చేయండి...



**ముదిగొండ, అక్టోబర్ 4, (ప్రభాతవార్త):** కల్లుగీత కార్మికులకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని అరికట్టేందుకు ఈ నెల 9న ఖమ్మం కలెక్టరేట్ ముందు ధర్నాకు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గౌడ్ అన్నలు కలిసికట్టుగా రావాలని జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ముదిగొండ మండలంలోని బాణాపురం గ్రామంలో ఛలో గీత అన్న ఛలో ఖమ్మం అనే పోస్టర్ రిలీజ్‌ను గ్రామంలోని గీత కార్మికుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కార్యదర్శి మరకంటి అంజయ్య గౌడ్, ముదిగొండ గీత కార్మికుల సంఘం కార్యదర్శి మరకంటి శ్రీనివాసరావు, బాణాపురం కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ అధ్యక్షులు మరికంటి రామలింగం గౌడ్, ఉపాధ్యక్షులు బెల్లంకొండ జనార్ధన్ గౌడ్, కార్యదర్శి కారంగి శ్రీనివాసరావు గౌడ్, గౌడ పెద్దలు బిందుదాసు, వత్సవాయి సైదులు, మాధవరావు, వత్సవాయి దేవేంద్రం, సత్యనారాయణ, గౌడ సంఘం పాల్గొన్నారు.

## పాలేరు



## స్వామినాధన్ సేవలు చిరస్మరణీయం



**నేలకొండపల్లి, అక్టోబర్ 4 (ప్రభాతవార్త):** వ్యవసాయ రంగానికి ఎంతో సేవ చేసిన ఎమ్మెస్ స్వామినాధన్ చిరస్మరణీయుడని భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పాలడుగు పూర్ణచంద్రప్రసాదు వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి నందు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఎమ్మెస్ స్వామినాధన్ సంతాపసభ జరిగింది. ఈ సందర్భంగా స్వామినాధన్ చిత్రపటం వద్ద పలువురు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ కార్యదర్శి యలమద్ది లెనిన్, కోశాధికారి తెల్లగొర్ల చినలింగస్వామి, సభ్యులు గెల్లా జగన్‌మోహనరావు, కొత్త రమేష్, పచ్చా తిరుపతయ్య, కనపర్తి కోటేశ్వరరావు, పొన్నగాని శ్రీనివాసరావు, ఏటుకూరి ప్రకాషరావు, బోనగిరి యుగంధర్, చారీ, భవనాసి దుర్గారావు, జివిరమణగుప్తా, వల్లంచెట్ల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## పివైఎల్ జిల్లా సభలను జయప్రదం చేయాలి

**నేలకొండపల్లి, (ప్రభాతవార్త):**



ఈ నెల 5వ తేదీన నేలకొండపల్లి లోని కేపిఎల్ నగర్ (సీతారామ ఫంక్షన్‌హాల్) నందు జరుగనున్న పివైఎల్ జిల్లా ఎనిమిదవ మహాసభలను జయప్రదం చేయాలని పివైఎల్ జిల్లా కార్యదర్శి ఎన్‌వి రాకేష్ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి నందు సంఘం మహాసభల నిర్వహణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎన్‌వి రాకేష్ మాట్లాడుతూ మహాసభలకు 200 మంది ప్రతినిధులు హాజరౌ తారని చెప్పారు. ఈ మహాసభలను టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వి.మనోహరరాజు ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. వక్తలుగా పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవస్ ప్రదీప్, సిపిఐఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు సివై పుల్లయ్య, నాయకులు బందెల వెంకయ్య, సంఘం జిల్లా అధ్యక్షుడు గంటా శ్రీనివాసరావు పాల్గొంటారని ఆయన చెప్పారు. ఈ మహాసభలలో యువజనులు ఎదుర్కొంటున్న సమస్యల పైన తీర్మానాలు చేసి భవిష్యత్ కార్యాచరణను రూపొందిం చనున్నట్లు ఆయన తెలిపారు.

## తక్షణమే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

**కామేపల్లి, అక్టోబర్ 4 (ప్రభాతవార్త):** ప్రభుత్వం తక్షణమే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని పీఆర్టీయు మండల అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, పి. రాములు డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించిన సంఘ సమావేశంలో ప్రసంగించారు. కుంటి సాకులు చెబుతూ పదోన్నతులు ఆపటం సరికాదు అన్నారు. ఇటీవల చేపట్టిన ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియలో సెకండరీ గ్రేడ్ టీచర్లకు పదోన్నతులు నిలిపివేయటం దారుణమని అన్నారు. విద్యావ్యవస్థకు మూల బిందువు, కేంద్ర బిందువు అయిన ఎస్జీటీలు రవాణా సౌకర్యం లేని, అత్యంత మారుమూల ప్రదేశా లలో విధులు నిర్వహిస్తున్నారని వారికి పదోన్నతి వచ్చినప్పుడే దగ్గర ప్రాంతాలకు అవకాశం దొరుకుతుందని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్రంలో అన్ని శాఖలకు పదోన్నతులు వచ్చినా, విద్యాశాఖలోని ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందన్నారు. ఏనాడు కూడా సక్రమంగా పదోన్నతులు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఇంకా 1989లో నియామకం పొందిన వారు కూడా అన్ని అర్హతలు ఉండి, పదోన్నతులు రాకపోవడంతో ఎస్‌జీటీలు గానే మిగిలి, పదవీ విరమణ అవుతున్నందున తీవ్రమైనమనోవేదనకు గురిఅవుతున్నారన్నారు. ఈ సమావేశంలో ఎస్. వెంక టేశ్వర్లు, ఎస్.నాగిరెడ్డి, మురళీధర్‌రెడ్డి, టీ.వెంకన్న, కెవి రమణ, డి.కోటేశ్వరరావు, ఎల్.బాలాజీ, మాలిక, బి.జయ, కుసుమకుమారి పాల్గొన్నారు.

# రాక్షస క్రీడ

రాబంధుల్లా వాలిపోతున్నారు

బంధులపై వసూళ్ళదందా

దళిత, బలహీనవర్గాల రక్తం పీల్చేస్తున్నారు

నిన్నటిదాకా ప్రతిపక్షం వంతు


అధికారపార్టీలోనూ మొదలైన అవినీతితంతు

అంగట్లో సరుకుల్లా పథకాలే అమ్మేస్తున్నారు

పేదోళ్ళ నుండి లక్షల్లో గుంజే ప్రయత్నాలు

కమీషన్ల వేటలో కనికరంలేనినేతలు

ఎన్నికల వేళ...అక్రమాలు గోల..?



రాజకీయం మాటున ఆడుతున్న రాక్షసక్రీడలో పేదోడు నలిగిపోతున్నాడు.ప్రభుత్వ పథకాలను గుండుగుత్తగా అమ్మేసుకుంటున్న నేతల అమానుషమైన తీరుతో పైసలు ఉంటేనే పథకాలు దరిజేరే పరిస్దితి వచ్చేసింది.ర్త్రాస ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టామని చెప్పకుంటూ వస్తున్న దళిత,బిసిబంధు పథకాలు రాజకీయ దళారీలచేతుల్లో పడి అడ్డదారిలో పయనిస్తున్న దుస్దితి నెలకొంది.

**ప్రభాతవార్త క్రైమ్ బ్యూరో/భద్రాద్రి కొత్తగూడెం**

పేద దళిత,బడుగు బలహీనవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపడున్నామని ఊదరగొట్టే ప్రభుత్వపెద్దలు ఆయా పథకాలు అర్హులకు సజావుగా అందుతు న్నాయా..లేదా.?అనే విషయంపై మాత్రం దృష్టి పెట్టడంలేదు. దీంతో ఆయా పథకాలను అంగట్లో సరుకులు అమ్మినట్లుగా నేతలు అమ్మేసుకుంటున్నారు. ప్రభుత్వ పథకాలు అందాలంటే ముందస్తుగానే నేతలకు లక్షల్లో సమర్పించుకునే అడ్డదారి వ్యవహారాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా అత్యంతపేదలకోసం ప్రవేశపెట్టిన దళితబంధు,బిసిబంధులాంటి పథకాలు ప్రస్తుతం రాజకీయ అవినీతిపరులచేతుల్లో చిక్కి విలవిలలాడుతున్నాయి.

**వసూళ్ళల్లో పోటీపడుతున్నపార్టీలుః**

దళితబంధు పేరుతో లక్షల్లో గడించేయాలని రాజకీయ దళారులు కంకణం కట్టుకు న్నారు. అందుల్లో భాగంగానే నియోజకవర్గాల్లో ఏపార్టీ ఎంఎల్ఏ ఐతే ప్రాతినిధ్యం వహిస్తుంటారో ఆపార్టీ నేతలు ఈ పథకాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగోలుగా వసూళ్ళకు పాల్పడుతున్న పరిస్దితి ఉంది.వసూళ్ళ వ్యవహారంలో అధికారపక్షమా.. ప్రతిపక్షమా అనే తేడాలేకుంగా నేతలు పోటీపడుతున్నారు.ఇక్కడ మానవతా విలువలు పూర్తిగా విస్మరించి నాయకులు వ్యవహరిస్తున్న తీరు విమర్శలుకు దారితీస్తోంది.

**భద్రాచలం నియోజకవర్గంలో భారీ కలెక్షన్స్ః**

దళితబంధు పేరుచెప్పి భద్రాచలం నియోజకవర్గంలో ప్రతిపక్ష,అధికారపక్షనేతలు పోటీపడి వసూళ్ళవేట సాగిస్తున్నారు.ప్రతిపక్ష ఎంఎల్ఏ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో ఆపార్టీకి చెందిన కొందరు నాయకులు మండలాలవారీగా లబ్దిదారుల నుండి రూ.1లక్షనుండి రూ.3లక్షల వరకూ వసూళ్ళు చేసారనే ఆరోపణలు వచ్చాయి.దళితబంధు పేరుతో హస్తంనేతలు నియోజకవర్గం వ్యాప్తంగా కోట్లల్లో వసూళ్ళు చేసి క్యాటగిరీల వారీగా పంచుకున్నా రనేది ప్రధానమైన విమర్శ.పథకంద్వారా లబ్దిదారులకు లబ్ది చేకూరకముందే ముంద స్తుగానే నేతలు వసూళ్ళకు పాల్పడి పంపకాలు చేసేసుకున్నారట. అయితే ప్రతిపక్షం ప్రతిపా దించిన లబ్దిదారులకు ఇంకా దళితబంధు రాకపో వడంతో ఆపార్టీకి చెడ్డపేరు తెచ్చిందనే చెప్పాలి.

**మేమేం తక్కువకాదుః**

నిన్న,మొన్నటివరకూ ప్రతిపక్షం దళితబంధుపేరుతో కోట్లల్లో వసూళ్ళు చేసారని రాబోయే ఎన్నికల్లో తమకు అదే ప్రచార అస్త్రంగా ప్రచారం చేసుకుంటూ వస్తున్న అధికారపార్టీ నేతలు ప్రస్తుతం అదే దళితబంధు పేరుతో వసూళ్ళకు శ్రీకారం చుట్టడం విమర్శలకు దారితీస్తోంది.భద్రాచలం నియోజక వర్గంలో కాంగ్రెస్‌పార్టీ ఎంఎల్ఏ ప్రాతినిధ్యం వహిస్తుండటంతో లబ్దిదారుల ఎంపికలో ఆపార్టీ వారికే ప్రాధాన్యతకల్పిం చడంతో అధికారపార్టీలో నిరసనలు వ్యక్తమైయ్యాయి. ఈ నేపధ్యంలో పార్టీ క్యాడర్‌లో వెలుగుచూస్తున్న వ్యతిరేకతను నియంత్రించే దిశగా అధికారపార్టీసైతం కొందరికి దళితబంధు ఇప్పించేదిశగా చేసిన ప్రయత్నాలు సఫలంఅయ్యాయి. నియోజకవర్గానికి ప్రత్యేకంగా మంజూరీ అయిన దళిత బంధుకు సంబందించి అధికారపార్టీకి చెందిన లబ్దదారుల ఎంపిక ఆయా పార్టీ ముఖ్యనేతల కనుసన్నలలోనే జరిగాయి. ఈ క్రమంలో భద్రాచలం నియోజకవర్గంలోని వివిద మండలాలల్లో అధికారపార్టీకి చెందిన నేతలు కొందరు ప్రతిపక్షంనేతలకు పోటీగా వసూళ్ళకు శ్రీకారం చుట్టడం చర్చ నీయాంశంగా మారింది. అధికారపార్టీ నేతలు సైతం దళితబంధు పేరుతో చేస్తున్న వసూళ్ళు వ్యవహారం ఆపార్టీలో కూడా వివాదాలకు కారణం అవుతోంది.ఈసారి ఎలాగైనా భద్రాద్రిలో పాగావేసి ఎంఎల్ఏ గెలిచితీరాలనే లక్ష్యంతో ముందుకు వెలుతున్న గుళాబీగూటిలో అడ్డదారిలో వసూళ్ళ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్న నేతలవల్ల నష్టంవాటిల్లే అవకాశాలు ఉన్నాయనే ఆవేదన కారుపార్టీ క్యాడర్లో వ్యక్తంఅవుతోంది.

ఇటీవలె భద్రాచలంలో కెటిఆర్ పర్యటన ఖరారై.అనివార్యకారణాలతో రద్దైన రోజున భద్రాద్రి కేంద్రంగా ఆపార్టీ ప్రముఖుల సమక్షంలో దళితబంధు కేటాయింపులకు సంబందించిన పంపకాలపై పెద్దఎత్తున్న గొడవలు సైతం జరిగాయి. అయితే దళితబంధు పేరుచెప్పి వివిద మండలాల్లో వసూళ్ళుమొదలెట్టిన నేతల వ్యవహారం వెలుగులోకి వస్తున్న నేపధ్యంలో అధికారపార్టీలో ఇదిపెద్దరచ్చకే దారితీస్తోంది.మరి బిఆర్ఎస్‌పార్టీ జిల్లాఅధ్యక్షులు,భద్రాచలం నియోజకవర్గం ఇన్‌చార్జిలు అక్రమవసూళ్ళ వ్యవహారాల ఆరోపణలపై ఎలా స్పందిస్తారో..?చూడాలి.

# కదిలిన అధికార యంత్రాంగం

**- వేసిన పెన్సింగ్ తొలగింపు**

**- 'వార్త' కథనానికి స్పందన**

**కొత్తగూడెం మున్సిపాలిటీ, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:**

"గూడెంలో జోరుగా.. కబ్జాలు" అంటూ వార్తా దినపత్రికలో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. ఒక్క కథనంతో అధికారుల్లోకి చలనం వచ్చింది... అధికార యంత్రాంగం కదిలింది. ప్రభుత్వ భూములు



కబ్జా జరుగుతుందన్న విషయాన్ని తెలుసుకున్న అధికారులు వాటిని కాపాడే పనిలో పడ్డట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీ పరిధిలోని గౌతమ్‌నగర్‌లో ఉన్న ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతోందని, రాత్రికి రాత్రే పెన్సింగ్‌ఏర్పాటు చేశారన్న కథనాన్ని 'వార్తా' పత్రిక నిర్భయంగా వెలుగులోకి తీసుకొచ్చింది. ఈ కథనానికి అధికారులు స్పందించి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే పెన్సింగ్‌ను తొలగించారు. ఎవరైనా సరే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తే ఊరుకునేది లేదంటూ హెచ్చరికలు జారీ చేశారు. అంగట్లో అప్పనంగా ప్రభుత్వ స్థలం వస్తుంటే ఎవురు మాత్రం చూస్తూ ఊరుకుంటారు... ఎవరైనా ఉచితంగా వచ్చే దానిపైనే ఆశలు పెట్టుకుంటారు కదా... అందుకే కాబోలు మన ప్రజా ప్రతినిధులు కూడా ఖాళీ స్థలాలను ఆక్రమించుకొని తమ స్వాధీనంలో ఉంచుకున్నట్లు తెలుస్తోంది. పూర్తి ఆధారాలతో కథనం ప్రచురితం కావడంతో అధికారులు అక్రమాలకు అడ్డుకట్ట వేయడం జరిగిందని, అదే విధంగా కొత్తగూడెంలో ఉన్న ప్రభుత్వ స్థలాల చుట్టు రక్షణ కంచెలు వేయడంతో పాటు హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.





# బాధ్యతలు స్వీకరించిన న్యాయమూర్తులు

**కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం రెండవ అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్‌గా నియమితులైన కే.సాయిశ్రీ బుధవారం మొదటి అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఎ.సుచరిత నుంచి బాధ్యతలు స్వీకరించారు. వారు మచిలిపట్నంలో ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి ఆంధ్ర యూనివర్సిటీ నుంచి బీఎల్ పట్టా పొందారు. మూడవ అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్‌గా వాంకుడోత్ శివనాయక్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు నుంచి బాధ్యతలు స్వీకరించారు. వారు ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. తదుపరి ఐఐటీ ఖరగ్‌పూర్‌లో మాస్టర్ ఆఫ్ లా పట్టా పొందారు.

# జిల్లా కోర్టు హాల్‌లో అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ సమీక్ష సమావేశం

**కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ హైదరాబాద్, నల్సా వారి ఆదేశాల ప్రకారం అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ క్యాంపెనింగ్‌లో భాగంగా సమీక్ష సమావేశాన్ని బుధవారం జిల్లా కోర్టు హాల్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హత ఉన్న విచారణ ఖైదీల విడుదల అంశంపైన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జిలు శ్యాంశ్రీ, భానుమతి, ఖమ్మం జిల్లా జైలర్ లక్ష్మీనారాయణ, భద్రాచలం స్పెషల్ సబ్ జైల్ సూపరింటెండెంట్ ఉపేందర్, ఇల్లెందు స్పెషల్ సబ్ జైల్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ పునర్నిర్మాణ పనుల పరిశీలన

**కొత్తగూడెం, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని గౌతంపూర్ కాలనీలో ఉన్న కమ్యూనిటీ హాల్ పునర్నిర్మాణ పనులను ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, ఏజీఎం సివిల్ రామకృష్ణ, డీవైజీఎం పనర్సనల్ శివకేశవరావు, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పర్యవేక్షించారు. ఏసీ సౌకర్యం ఏర్పాటు అనంతరం శుభకార్యాలు చేసుకోవాలని కమ్యూనిటీ హాల్ త్వరలోనే ఆధీనంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీర్ అచ్యుత రామారావు, నిమ్మల రాజేశ్వరరావు, చిలక రాజయ్య, ఎండీ సత్తార్‌పాషా, వెంకటేశ్వర్లు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.